


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 50 | ఆదివారం 16 - 3 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 50 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 16 SUNDAY MARCH 2025 PAGES : 8 Rs :2-00



### స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో...

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- అభివృద్ధి-సంక్షేమం-సుపరిపాలనతో ముందుకెళ్తున్నాం
- గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు, పరదాలు కట్టుకుని తిరిగారు
- సుస్థిరమైన ప్రభుత్వంతోనే వేగవంతమైన అభివృద్ధి సాధ్యమవుతుంది
- కేంద్రం అందిస్తున్న ఆర్థిక సాయంతో రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధి చేస్తాం
- తణుకులో స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు
- ఎన్టీఆర్ పార్కులో మున్సిపల్ కార్మికులతో కలిసి చెత్తను ఊడ్చి పరిశుభ్రం చేసిన ముఖ్యమంత్రి



తణుకు, మార్చి , 15 : స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలి. ఇళ్లతో పాటు మన చుట్టూ ఉన్న పరిసరాలు, స్కూళ్లు, కాలేజీలు, ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాలు, ప్రార్థనా మందిరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. గత పాలకులు రాష్ట్రాన్ని విధ్వంసం చేశారు. రూ. 10 లక్షల కోట్ల అప్పుభారం ప్రజలపై మోపారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నామని, ప్రజల సహకారంతో ఏపీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తణుకులో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.

**ఇది ప్రజా ప్రభుత్వం :** 1978, మార్చి 15వ తేదీ ... 45 ఏళ్ల క్రితం ఇదే రోజు నేను మొదటి సారి అసెంబ్లీలో అడుగుపెట్టాను. ఈ రాష్ట్రంలో ఎవరికీ దక్కని అసాధారణ గౌరవం నాకు దక్కింది. తెలుగు ప్రజలకు సేవ చేయాలన్నదే నా లక్ష్యం. పాలనలో సంస్కరణలు తెస్తున్నాం. టీడీపీ, బీజేపీ, జనసేన కలయికను ప్రజలు ఆశీర్వదించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రం అభివృద్ధి బాట పట్టింది. స్వర్ణాంధ్ర 2047 పేరుతో ఒక స్పష్టమైన విధానం తీసుకొచ్చాం. గత పాలకులు ఏనాడైనా ప్రజల్లో తిరిగారా ? పరదాలు కట్టుకుని తిరిగారు. గాల్లో వస్తుంటే నేలపై చెట్లు నరికించారు. ప్రజలు స్వేచ్ఛగా మాట్లాడే పరిస్థితులు లేకుండా చేశారు. ఐదేళ్లు రాష్ట్రాన్ని లూటీ చేసి రూ. 10 కోట్ల అప్పులు ప్రజలపై మోపారు. అసలు , వడ్డీ కడుతున్నాం. గత పాలకులు చెత్తపైనా పన్ను వేశారు. మీ పట్టాదారు పుస్తకాలపై వారి బొమ్మలు వేశారు. రాజముద్రతో పట్టాదారు పుస్తకాలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి లక్షల భూములు కబ్జా చేసేందుకు సిద్ధమయ్యారు. రికార్డులు తారుమారు చేశారు. ప్రైవేటు భూములు 22 ఏ కింద పెట్టేశారు. తప్పులు చేసి కప్పిపుచ్చుకునేందుకు రాజకీయ ముసుగులో ఎదురుదాడి చేస్తున్నారు.

3వ పేజీలో



# జైల్లో నా పట్ల కఠినంగా వ్యవహరించారు: అమిత్ షా



న్యూఢిల్లీ :ఇందిరాగాంధీ హయాంలో ఆమెకు వ్యతిరేకంగా విద్యార్థులమంతా కలిసి ఆందోళన నిర్వహించామని, ఆ సమయంలో తాను వారం రోజులు జైల్లో ఉన్నానని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. తన పట్ల కఠినంగా వ్యవహరించారని, తనపై భౌతికంగా దాడి చేశారని ఆరోపించారు. అసోంలోని డెర్గావ్‌లో గల లచిత్ బర్ఫుకాన్ పోలీస్ అకాడమీ ప్రారంభోత్సవం సందర్భంగా అమిత్ షా మాట్లాడుతూ, అసోంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు నిర్బంధాలను ఎదుర్కొన్నానని అన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అసోంలో శాంతికి ఏమాత్రం కృషి చేయలేదని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మెరుగయ్యాయని అన్నారు. పది వేల మంది యువత ఆయుధాలను వీడి జనజీవన స్రవంతిలో కలిశారని పేర్కొన్నారు. మొఘలుల దాష్టీకాలను, సామ్రాజ్యవాదాన్ని ఎదుర్కొన్న లచిత్ బర్ఫుకాన్ పేరును పోలీస్ అకాడమీకి పెట్టడం హర్షణీయమన్నారు. చరిత్రను కేవలం అసోంకు మాత్రమే పరిమితం చేయకుండా దేశవ్యాప్తంగా తెలియజేయాల్సి ఉందని అన్నారు.

# హిందీ తప్పనిసరి అని అందులో ఎక్కడా చెప్పలేదు: పవన్ కళ్యాణ్



అమరావతి: జాతీయ, సాంస్కృతిక సమైక్యతను సాధించడంలో భాషను బలవంతంగా రుద్దడం లేదా గుడ్డిగా వ్యతిరేకించడం రెండూ సహాయపడవని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. తాను హిందీ భాషకు వ్యతిరేకం కాదని, దానిని తప్పనిసరి చేయడాన్నే వ్యతిరేకించానన్నారు. జాతీయ విద్యా విధానం-2020లో హిందీని తప్పనిసరి చేయనప్పుడు, బలవంతంగా రుద్దుతున్నారంటూ అసత్య కథనాలు వ్యాప్తి చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని ఆయన విమర్శించారు. "జాతీయ విద్యా విధానం-2020 ప్రకారం, విద్యార్థులకు ఒక విదేశీ భాషతో పాటు తమ మాతృభాషతో సహా రెండు భారతీయ భాషలను నేర్చుకునే అవకాశం ఉంది. హిందీ నేర్చుకోవడానికి ఇష్టం లేనివారు తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, మరాఠీ, సంస్కృతం, గుజరాతీ, అస్సామీ, కాశ్మీరీ, ఒడియా, బెంగాలీ, పంజాబీ, సింధీ, బోడో, డోగ్రీ, కొంకణి, మైథిలి, మెయిటీ, నేపాలీ, సంతాలీ, ఉర్దూ లేదా ఇతర భారతీయ భాషలను ఎంచుకోవచ్చు. బహుళ భాషా విధానం విద్యార్థులకు ఎంపిక చేసుకునే స్వేచ్ఛను ఇవ్వడానికి, జాతీయ ఐక్యతను ప్రోత్సహించడానికి, భారతదేశ గొప్ప భాషా వైవిధ్యాన్ని పరిరక్షించడానికి రూపొందించారు. రాజకీయ ఎజెండాల కోసం ఈ విధానాన్ని తప్పుగా అర్థం చేసుకోవడం, నేను వైఖరిని మార్చుకున్నానని చెప్పడం కేవలం అవగాహన లేమిని ప్రతిబింబి స్తుంది. భాషా స్వేచ్ఛ, ప్రతి భారతీయుడికి విద్యా స్వేచ్ఛ అనే సూత్రా నికి జనసేన పార్టీ కట్టుబడి ఉంటుంది" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

# కులగణనపై బీఎస్పీ అధినేత్రి మాయావతి కీలక సూచన



న్యూఢిల్లీ : దేశంలో కులగణన చేపట్టాలని ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, బీఎస్పీ అధినేత్రి మాయావతి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ దిశగా చర్యలు తీసుకోవాలని ఆమె అన్నారు. కాన్షీరామ్ జయంతి సందర్భంగా 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేసిన ఆమె కులగణన చేయాలని పునరుద్ఘాటించారు.సమగ్ర అభివృద్ధి కోసం జనగణన అవసరమని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం దీనిని విస్మరించకూడదని పేర్కొన్నారు. కులగణన చేయకుంటే అది సుపరిపాలన కాబోదని ఆమె రాసుకొచ్చారు. కులగణన చేయకపోవడంపై ఒక పార్లమెంటరీ కమిటీ కూడా అసంతృప్తిని వ్యక్తం చేసిందని గుర్తు చేశారు.ఉత్తరప్రదేశ్‌లో 80 శాతం మంది బహుజనులు ఉన్నారని, ఇలాంటి చోట్ల కులగణన చాలా ముఖ్యమని పేర్కొన్నారు. మరో ట్వీట్‌లో మాయావతి తనను తాను ఉక్కు మహిళగా పేర్కొన్నారు. ఉక్కు మహిళ నాయకత్వంలోని బీఎస్పీ మాటల కంటే చేతలకు ఎంతటి విలువను ఇస్తుందో ఉత్తరప్రదేశ్ ప్రజలకు తెలుసని అన్నారు.

# శ్రీశైలం భక్తులను ముంచేస్తున్న నకిలీ వెబ్ సైట్



శ్రీశైలం: భ్రమరాంబికా మల్లికార్జునస్వామి వారిని దర్శించుకోవడానికి ప్రతి రోజు వేలాది మంది భక్తులు వస్తుంటారు. శ్రీశైలంకు వచ్చే భక్తులు వసతి కోసం శ్రీశైలం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శిస్తూ ఉంటారు. ఈ క్రమంలో ఒక మోసం తెరపైకి వచ్చింది. వసతి కోసం దేవస్థానం అధికారిక వెబ్ సైట్ ను సందర్శించే భక్తులను మోసం చేస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. కొందరు కేటుగాళ్లు శ్రీశైలం దేవస్థానం పేరుతో నకిలీ వెబ్ సైట్ క్రియేట్ చేశారు. ఈ క్రమంలో కొందరు భక్తులు తెలియక ఆ వెబ్ సైట్ లోకి వెళ్లి, డబ్బులు కూడా చెల్లించారు. శ్రీశైలంకు వచ్చిన తర్వాత తాము మోసపోయామనే విషయాన్ని సదరు భక్తులు గుర్తించారు. వెంటనే ఆలయ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో, నకిలీ వెబ్ సైట్ గుట్టు రట్టయింది. మరోవైపు, ఇలాంటి మోసాలు జరగకుండా ఆలయ అధికారులు దృష్టి పెట్టాలని భక్తులు కోరుతున్నారు.

# కోకాపేటలో అగ్ని ప్రమాదం...

హైదరాబాద్ పరిసరాల్లోని కోకాపేటలో అగ్ని ప్రమాదం జరిగింది. కోకాపేటలో ఉన్న జీఏఆర్ భవనంలో ఈ ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదంలో ఆరుగురు ఐటీ ఉద్యోగులు గాయపడ్డారు. గాయపడిన వారిని సమీపంలోని కాంటినెంటల్ ఆసుపత్రికి తరలించారు. సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పేసే ప్రయత్నం చేస్తోంది.

**సైదాబాద్ ఆలయంలో ఉద్యోగిపై దాడి**

సైదాబాద్ భూలక్ష్మి మాత ఆలయంలో ఉద్యోగిపై గుర్తు తెలియని వ్యక్తి రసాయనం చల్లి దాడి చేశాడు. ఆలయంలోకి వచ్చిన దుండగుడు అకౌంటెంట్ నర్సింగరావును వివరాలు అడుగు తున్నట్లు కెమెరాలో కనిపిస్తోంది. నర్సింగరావు కూర్చొని ఉండగా అతడి తలపై నిందితుడు రసాయన పౌడర్ చల్లి, దాడి చేశాడు. ఈ ఘటనలో నర్సింగరావుకు గాయాలయ్యాయి. అతడిని స్థానికులు ప్రైవేటు ఆసుపత్రికి తరలిం చారు. దాడికి పాల్పడిన వ్యక్తి అక్కడి నుండి పరారయ్యాడు.

# రాజకీయ చరిత్రలో సీఎం చంద్రబాబు అరుదైన రికార్డు

**చంద్రన్న రాజకీయ జీవితం అందరికీ ఆదర్శం.**
**కఠోర శ్రమ క్రమశిక్షణ ఆయుధం: నిరంతర కృషివలుడు చంద్రబాబు**
**కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష: ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు**

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజల ఆశీస్సులతో అరుదైన గౌరవం దక్కించుకున్నారని ఆయన రాజకీయ ప్రయాణం ..అందరికీ ఆదర్శనీయమని, అభివృద్ధి.. సంక్షేమం.. కఠోర శ్రమ, సామాజిక న్యాయానికి చంద్రబాబు ప్రతీకని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ మాజీ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. సీఎం చంద్రబాబుకు కార్యకర్తలే బలమే శ్రీరామరక్ష అన్నారు.సీఎం చంద్రబాబు శాసనసభలో తొలి ప్రమాణస్వీకారానికి నేటితో 47 ఏళ్ళ పూర్తి చేసుకున్నారని ఆయన రాజకీయ జీవితం అందరికీ ఆదర్శమన్నారు. శాసనసభ్యునిగా 15 మార్చి 1978న మొదటిసారిగా ఎమ్మెల్యేగా చంద్రబాబు శాసనసభలో ప్రమాణస్వీకారం చేశారన్నారు. నేటితో 47 ఏళ్ల పూర్తయ్యాయని ఎమ్మెల్యేగా 41 ఏళ్ళు, సీయంగా 15 ఏళ్ల పూర్తిచేసుకుని ఏపీ చరిత్రలో అరుదైన రికార్డు సొంతం చేసుకున్న ప్రథమస్థానంలో చంద్రబాబు ఉన్నారన్నారు. అభివృద్ధి.. సంక్షేమం.. సామాజిక న్యాయం చేయడంలో బహుముఖ ప్రజ్ఞ చూపడం వల్లనే ఇంత సుదీర్ఘకాలం చంద్రబాబును ప్రజలు ఆదరించారని పేర్కొన్నారు. విజన్ 2020 నిజమై లక్షలాది ఉద్యోగాలు కల్పించిందని, సంపద సృష్టించిందని. నేడు స్వర్ణాంధ్ర విజన్ 2047తో పౌరుల తలసరి ఆదాయం 35 లక్షలకు పెంచేందుకు అహరహం కృషి జరుగుతున్నదన్నారు.

**చారిత్రక విజయాలు... చంద్రబాబు సొంతం**

సైబరాబాద్, ప్రజా రాజధాని అమరావతి, పోలవరం సృష్టికర్త.. అభివృద్ధి ప్రధాత: ఉమ్మడి ఏపీలోని 23 జిల్లాల యువత 30 లక్షల మందికి సైబరాబాద్ ఉద్యోగాలు, ఉపాధి కల్పించింది. ఐటీ విప్లవం తెచ్చి తెలుగుబిడ్డల్ని 100కు పైగా దేశాలలో పెద్ద ఉద్యోగస్తుల్ని చేశారు. విద్యుత్ వెలుగులు నింపిన నేత రాష్ట్రంలో 18 మంది సీయంలు స్థాపించిన విద్యుత్ స్థాపిత సామర్థ్యం సుమారు 5 వేల మెగావాట్లు - చంద్రన్న ఒక్కరే 15 వేల మెగావాట్ల సామర్థ్యం గల విద్యుత్ ప్లాంట్లు స్థాపించారు. ఇవే లేకపోతే కరెంటు కోతలు వుండేవి. పారిశ్రామిక ప్రగతి వుండేది కాదు. వ్యవసాయ మోటార్లకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. బీసీ వృత్తులు, ఎస్సీ, ఎస్టీలకు ఉచిత విద్యుత్ ఉండేది కాదు. ఆక్వా రైతులకు రూ.1.50కే విద్యుత్ ఉండేది కాదు. రహదారుల నిర్మాణం: సమైక్య రాష్ట్రంలో 51 వేల కి.మీ., నవ్యాంధ్రలో ఇప్పటికి 35 వేల కి.మీ. రోడ్లు నిర్మించారు. నెల్లూరు- చెన్నై జాతీయ రహదారి నిర్మాణానికి బీజం వేసి నేటి జాతీయ రహదారుల నిర్మాణాలకు ప్రేరణ ఇచ్చారు.



**పోలవరం.. పట్టిసీమ.. బనకచర్ల., నదుల అనుసంధానకర్త** : ఎన్టీఆర్ తెలుగుగంగ ద్వారా కృష్ణా-పెన్నా అనుసంధానం చేశారు.చంద్రన్న పట్టిసీమ ద్వారా గోదావరి, కృష్ణా అనుసంధానం చేశారు. అలాగే పురుషోత్తమపట్నం ద్వారా వంశధార, నాగావళి అనుసంధానానికి కృషి జరుగుతున్నది.

**పెట్టుబడుల ఆకర్షణ.. ఉద్యోగ కల్పన:** సైబరాబాద్ 30 లక్షల ఉద్యోగాలు, ఉపాధి కల్పించారు.2014-19 మధ్య రూ.5 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించి 5.13 లక్షల ఉద్యోగాలు కల్పించారు.1.80 లక్షల ఉపాధ్యాయ నియామకాలు చేశారు నేడు 16,347 ఉద్యోగాలతో డీయస్సీనేడు రూ.6.5 లక్షల కోట్లు పెట్టుబడులు ఆకర్షించి 4 లక్షల ఉద్యోగ కల్పనకు కృషి జరుగుతున్నది.

**సంక్షేమ సారధి చంద్రన్న...**జగన్, ఆయన తండ్రి కలిపి పించన్లకు ఇచ్చింది రూ.1,125 కాగా, చంద్రబాబు ఒక్కరే రూ.2,775 పెంచి ఇచ్చారు. ఐదేళ్లలో రూ.1.60 లక్షల కోట్లు పించన్లు ద్వారా ఇస్తున్న పేదల పెన్నిధి చంద్రన్న.జగన్ పదిచ్చి వంద కొట్టేసే మోసకారి సంక్షేమ పథకాలు పెట్టారు. పేదలు సొంత కాళ్లపై నిలబెట్టే విదేశీ విద్య, ఇన్నోవా కార్లు, ఆదరణ పథకాలు రద్దు చేశారు.సబ్ నిధులు దారిమళ్లించారు. చంద్రబాబు పేదల్ని సొంత కాళ్లపై నిలబెట్టే సంక్షేమ పథకాలిచ్చాడు. ఆదరణ పరికరాల ద్వారా బీసీల్ని సొంత కాళ్లపై నిలబెట్టారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో ఇన్నోవా కార్లిచ్చి డ్రైవర్లని ఓనర్లు చేశారు. అంబేద్కర్ విదేశీ విద్య, సివిల్స్ కోచింగ్ పెట్టారు.భూమి కొనుగోలు పథకమిచ్చారు. వ్యాపార, పారిశ్రామిక రాయితీలు భారీగా ఇచ్చి సొంత కాళ్లపై నిలబెట్టిన నిజమైన సంక్షేమ సారధి చంద్రన్న 12 లక్షల నాణ్యమైన ఇళ్లు నిర్మించి పేదలకు ఇచ్చారు చంద్రన్న.సామాజిక న్యాయానికి మారు పేరు చంద్రన్న మహిళా సాధికారత : విద్య, ఉద్యోగాల్లో 33% రిజర్వేషన్ స్థానిక సంస్థల ఎన్నికల్లో 33% రిజర్వేషన్ కల్పన.డ్వాక్రా వ్యవస్థను దేశంలోనే మొదటిస్థానంలో నిలిపారు. నేడు రూ.60 వేల కోట్లు బ్యాంకు రుణాలు తీసుకునే స్థాయికి కోటిమంది డ్వాక్రా మహిళలు ఎదిగారు. దీపం-1 ద్వారా నాడు 65 లక్షల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు... దీపం-2 ద్వారా 93 లక్షల ఉచిత గ్యాస్ కనెక్షన్లు ఇచ్చారు. పాడి పరిశ్రమలో, ఐటీ ఉద్యోగులుగా అధిక శాతం మహిళలు ఉద్యోగాలు, ఉపాధి పొందుతున్నారంటే అది చంద్రన్న సంకల్పమే. జగన్ ఏజెన్సీలో గంజాయి పెంచగా... చంద్రన్న కాఫీ తోటలు పెంచారు. అరకు కాఫీని ప్రపంచవ్యాప్తం చేశారు.ఆపద్బాంధవుడు చంద్రన్నవరదలు, ప్రకృతి విపత్తుల్లో చిక్కుకున్న బాధితుల పాలిట ఆపద్బాంధవుడు.హుదుద్ అతలాకుతలమైన విశాఖను వాయు వేగంతో పునర్నిర్మించారు.కోనసీమ సైక్లోన్, తిత్లి సైక్లోన్తో శ్రీకాకుళం, తుంగభద్ర వరదలకు, కర్నూలు, విజయవాడ వరదలు, ఉక్రెయిన్ యుద్ధంతో చిక్కు కున్న విద్యార్థులు, చార్ దామ్ వరదల్లో చిక్కుకున్న తెలుగువారిని ఆదుకోవడంలో ఆయనకు అయనే సాటి.స్థానిక సంస్థలకు నిధులు, విధులు బదలాయించి వికేంద్రీకరణ పంచాయితీలు, మున్సిపాలిటీలకు కేంద్ర విడుదల చేసిన 15 వేల కోట్లు జగన్ దారి మళ్లించి నిజమైన వికేంద్రీకరణకు గండికొట్టారు. పంచాయితీలు, మున్సిపాలిటీలకు కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులు రూ.27 వేల కోట్లు దారి మళ్లించకుండా చంద్రబాబు ప్రభుత్వం స్థానిక సంస్థలకు విడుదల చేసి నిజమైన వికేంద్రీకరణకు పట్టం కట్టారు. చంద్రబాబు 29 అంశాలలో పంచాయితీలకు అధికారాన్ని బదలాయించారు. లోకేష్ 32 వేల కి.మీ. రోడ్లు వేశారు. రాయలసీమ, ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులు, పరిశ్రమలు అత్యధిక భాగం చంద్రన్న పాలనలో నిర్మించినవే.

**ఉద్యోగ కార్మిక సంక్షేమం** :చంద్రబాబు ఉద్యోగులు, పెన్షనర్లకు 43 శాతం ఫిట్మెంట్ పీఆర్సీ ఇవ్వగా, దీన్ని జగన్ 27 శాతానికి కోతకోశారు.ఒక కోటి 30 లక్షల మంది అసంఘిటత కార్మికులకు చంద్రన్న బీమా ఇచ్చారు. జగన్ అన్న క్యాంటీన్లు రద్దు చేయగా, చంద్రబాబుగారు తిరిగి 204 అన్న క్యాంటీన్లు పెట్టారు.ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా సేవలు:19 లక్షల మందికి ఉచిత వైద్యం అందించారు. 83 వేల యూనిట్ల రక్తాన్ని అందించారు. విపత్తుల్లో 20 లక్షల మందికి సాయం చేశారు. వేలాది మందికి విద్యాదానం చేశారు. చట్టబద్ధ పాలన చేస్తూ ల్యాండ్, శాండ్, వైన్, మైన్, ఎర్రచందనం, గంజా, డ్రగ్స్, రేషన్ బియ్యం మాఫియాలపై చర్యలు తీసుకుంటూ చంద్రబాబుగారు ప్రజల ధన, మాన, ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తున్నారు.

# విద్యార్థులు కల్తీ పదార్థాలకు దూరంగా ఉండాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: జిల్లాలో ఘనంగా ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవం వేడుకలు నిర్వహించారు. కల్తీ పదార్థాలకు దూరంగా విద్యార్థులుండాలని డిఎస్ఓ ఇ.బి.విలియమ్స్ కోరారు. రాష్ట్ర పౌర సరఫరాల కమీషన్ వారి ఉత్తర్వుల మేరకు ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవ వేడుకలు జిల్లాలోని వెదుళ్లపల్లి లోగల జిల్లా పరిషత్ హైస్కూల్ నందు నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిఎస్ఓ ఇ.బి. విలియమ్స్ హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ వినియోగదారుల సంఘాల సమాఖ్య చైర్మన్ మరియు జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం కన్వినర్ డి.ఇమ్మానియేలు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వినియోగదారులు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ప్రకృతి వనరులను రక్షించాలని, ఆహార పదార్థాలను వేస్ట్ చేయకూడదని, విద్యార్థులు రంగులు, రసాయనాలతో కూడిన కల్తీ పదార్థాలను తిని అనారోగ్యానికి లోనుకాకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కల్తీ పదార్థాలపై అవగాహన కల్పించారు. తూనికలు కొలతల శాఖ నుండి రామ్ దాస్, కె. నాగేశ్వరరావు పాల్గొని, తూనికలు కొలతల గురించిన స్టాల్ ద్వారా జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి బ్రహ్మం ఆరోగ్యం పట్ల, వ్యవసాయ శాఖ నుండి లక్ష్మీ విత్తనాలు, ఎరువులు కొనుగోలు సమయంలో తీసుకోవలసిన అంశాలపై మాట్లాడారు, జిల్లా సైన్స్ అధికారి సాదిక్, హైస్కూల్ హెడ్మాస్టర్ సుబ్బారావు, వినియోగదారుల సంఘాల నుండి కరిముల్లా, బాలాజీరెడ్డి, డిసిపిసి సభ్యులు కట్టా శ్రీనివాసరావు, ఎస్ డి మతీన్, స్కూలు సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇంటి పన్నులు చెల్లించకుంటే అభివృద్ధిని ప్రజలే అడ్డుకున్న వారవుతారు:కమీషనర్ రఘునాథ్ రెడ్డి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి15: పట్టణ ప్రజలు సకాలంలో ఇంటి పన్నులు చెల్లించి పురపాలక సంఘ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి అన్నారు. శనివారం తన కార్యాలయములో విలేకరుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్నులు సకాలం లో చెల్లించి అభివృద్ధికి సహకరించుట ప్రతిఒక్కరి బాధ్యత అని, ఇప్పటికే తమ సిబ్బందిని ప్రజల వద్దకు పంపించి ఇంటి పన్నులు, నీటి కుళాయి పన్నులు వసూళ్లు చేస్తున్నామని తెలిపారు. ఇంటి పన్ను వసూలు, నీటి పన్ను వసూలు చెల్లించకుండా ఉంటే మన బాపట్ల అభివృద్ధిని బాపట్ల ప్రజలే అడ్డుకున్న వారు అవుతారని నూటికి నూరు శాతం పన్ను చెల్లించి రాష్ట్రస్థాయిలో బాపట్ల పురపాలక సంఘాన్ని మొదటి స్థానంలో నిలబెట్టడంతో పాటు, ప్రస్తుత ఆర్థిక సంవత్సర ఇంటి పన్ను వసూళ్లతో ముడిపడి ఉన్న 15వ ఆర్థిక సంఘం నిధులను బాపట్ల తెచ్చుకునే విధంగా బాపట్ల ప్రజలు సహకరిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్థికవంతులు,విద్యావంతులు, వివిధ రకాలుగా ఉన్న పారిశ్రామిక వ్యక్తులు, వ్యాపారస్తులు, ప్రజలందరూ ఇంటి పన్ను చెల్లించి బాపట్ల అభివృద్ధికి దోహదపడాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి కోరారు. పట్టణ అభివృద్ధి ప్రజల పైనే ఆధారపడి ఉందని ప్రజలందరి సహకారంతోనే అభివృద్ధికి శ్రీకారం చుడతామని ఆయన పిలుపునిచ్చారు.

# ప్లాస్టిక్ ను నిర్మూలిద్దాం.. ఎంపీడీవో యుగ కీర్తి




రాయల్ జర్నలిజం ( కాకుమాను)
రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతి నెల 3వ శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కాకుమాను మండలంలోని బాలుకొండు వారి పాలెం సచివాలయం పరిధిలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ ఆంధ్ర కార్యక్రమంలో సర్పంచ్ శ్రీ. మెరిగల శాంత కుమారి, మాజీ సర్పంచ్ కంద్రు శ్రీనివాసరావు, కాశం బాబురావు గ్రామ పార్టీ నాయకులు,ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాట్లాడుతూ ప్లాస్టిక్ ని వాడటం వాళ్ళ అనేక రోగాలు వస్తాయి అని ప్రతి ఇంట్లో ప్లాస్టిక్ ని నిషేధిద్దాం అని తెలిపినారు, కాకుమాను గ్రామంలో ఇంకుడు గుంటల నిర్మాణ కార్యక్రమంలో పాల్గొన్నారు, వాటి యొక్క ఉపయోగాలను లబ్ధిదారులకు తెలియపరిచినారు, మహిళలకు ప్లాస్టిక్ కవర్ ల బదులుగా క్లాత్ బాగ్స్ వాడాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కే యుగ కీర్తి, స్వచ్ఛ భారత్ మండల కోఆర్డినేటర్ పి ప్రసన్న , సిహెచ్ రవిబాబు , కే. సింగారావు, హౌసింగ్ , డి మారుతీ రావు,,ఏ. రమేష్ బాబు,గ్రామ నాయకులు , ఉపాధి హామీ కూలీలు, మహిళలు తదితరులు పాల్గొని పాల్గొన్నారు.

# స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్ మరియు జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల అన్నారు. బాపట్ల



సూర్యలంక బీచ్ లో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రత్యేక అధికారి మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ స్వర్ణ కార్యక్రమాలు భాగా జరుగుతున్నాయని ఆమె చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలో పర్యవేక్షించడానికి ప్రత్యేక అధికారులను నియమించిందన్నారు. జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక రూపంలో ఇస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను అమలు చేస్తున్నారని వివరించారు. ఇందుకోసం అధికారులకు దిశా నిర్దేశం చేశారన్నారు. స్వచ్ఛఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు జయప్రదానికి ప్రజల భాగస్వామ్యం కావాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాలు, గ్రామాల్లో పారిశుద్ధ కార్యక్రమాలు చేపట్టి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేసే విషయంపై మహిళలకు అవగాహన కల్పించాలని ఆయన అన్నారు. సేకరించిన తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర చెత్తను చెత్త సంపద తయారీ కేంద్రానికి తరలించాలన్నారు. చెత్త సేకరించే సమయంలోనే వేర్వేరుగా చేసి తిరిగి వాటిని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలోని 17 లక్షల మంది ప్రజలు ఉన్నారని, వీరి కొరకు ఈ కార్యక్రమం జరుగుతుందని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఆయన అన్నారు. ఈరోజు సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో వేలాది మంది ప్రజలు భాగస్వాములయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం స్వచ్ఛంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. పచ్చదనం పరిశుభ్రతా



కార్యక్రమాల అమలులో ఇప్పటికీ కొంత వెనకబడి ఉన్నామన్నారు. రాబోయే రోజుల్లో సింగపూర్, లండన్ లాంటి దేశాలకు దీటుగా మన రాష్ట్రంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు అమలు చేయాలని ఆయన అన్నారు. మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర



కార్యక్రమాలు నిర్వహించడం పండుగ వాతావరణాన్ని కల్పిస్తుందన్నారు. ఈ సందర్భంగా సూర్యలంక బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి కృతిక శుక్ల, జిల్లా కలెక్టర్ జై వెంకట మురళి, శాసన సభ్యులు



నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు, పారిశుద్ధ కార్మికులు, అధికారులతో మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, జిల్లా అటవీ శాఖ అధికారి బీమయ్య, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జెన్నెమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి పురుషోత్తం, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ ఆవరణలో "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం చేపట్టిన జిల్లా పోలీస్ అధికారులు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ స్వయంగా "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమంలో పాల్గొని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ పరిసరాలను శనివారం శుభ్రం చేశారు. ప్రతి నెల మూడవ శనివారం "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమన్ని జిల్లా వ్యాప్తంగా పోలీస్ కార్యాలయాలు, స్టేషన్ లలో నిర్వహించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అడిషనల్ ఎస్పీ ఆధ్వర్యంలో ఎఆర్ డిఎస్పీ విజయసారధి, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఐ మౌలుద్దీన్, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్"



కార్యక్రమంలో పాల్గొని కార్యాలయ ప్రాంగణాన్ని శుభ్రపరిచారు. అదనపు ఎస్పీ స్వయంగా చీపురు చేత పట్టి కార్యాలయ ప్రాంగణంలోని చెత్తను ఊడ్చారు. చెట్లకు పాదులు ఏర్పాటు చేసి వాటికి నీళ్ళు పోశారు. అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం రోజు "స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛత దివస్" కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్, కార్యాలయాలలో విధులు నిర్వహించే పోలీసు అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని తెలిపారు. క్రమశిక్షణకు మారుపేరైన పోలీస్ శాఖలో విధులు నిర్వహించే పోలీసులు ఎంత క్రమశిక్షణతో ఉంటారో వారు విధులు నిర్వహించే పరిసరాలు కూడా అంతే పరిశుభ్రంగా ఉంచాలన్నారు. చెత్తాచెదారం, కాగితాలు ఎక్కడ పడితే అక్కడ వేయకుండా వాటికి డస్ట్ బిన్ లు ఏర్పాటు చేసుకొని వాటిలో వేయాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. విధులు నిర్వహించే పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆహ్లాద కరంగా విధులు నిర్వహించవచ్చునన్నారు.

# బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఏపీ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు కమీషనర్, జిల్లా ప్రత్యేక అధికారి కృతికా శుక్లా తెలిపారు. బాపట్ల పట్టణం బాపట్ల జూనియర్ కళాశాలలోని పరీక్షా కేంద్రాన్ని జిల్లా ప్రత్యేక అధికారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షల తీరు, పరీక్షా కేంద్రంలో వనరులను ఆమె పరిశీలించారు. ఇంటర్మీడియట్ పరీక్షలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యంత్రాంగం పకడ్బందీగా చర్యలు తీసుకుందని ప్రత్యేక అధికారి చెప్పారు. బాపట్లలోని అన్ని పరీక్ష కేంద్రాలలో ప్రశాంతంగా పరీక్షలు జరిగాయన్నారు. విద్యార్థులకు ఎలాంటి సమస్యలు రాకుండా యంత్రాంగం చర్యలు తీసుకుందన్నారు. జిల్లాలో 36 పరీక్షా కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రధమ, ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగాయని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రత్యేక అధికారికి వివరించారు. 7,979 మంది విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు రాయాల్సి ఉండగా 7,710 మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. మిగిలిన 269 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ప్రత్యేక అధికారి దృష్టికి తెచ్చారు. వారి వెంట జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, కళాశాల ప్రధానాచార్యులు జి కోటేశ్వరరావు, పరీక్షా కేంద్రం సి ఎస్ టి.భవాని, తదితరులు ఉన్నారు.

# సూర్యలంకను షూటింగ్ స్పాట్‌గా చేయండి..



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 15: ఇప్పటివరకు జిలాలో పర్యాటక కేంద్రంగా ఉన్న సూర్యలంక బీచ్ తీరాన్ని సినిమా షూటింగులకు స్పాట్ గా ఏర్పాటు చేయవలసిందిగా "మా" ఏపీ( మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ 24 విభాగాల యూనియన్ ) వ్యవస్థాపక అధ్యక్షుడు, సినీ దర్శకుడు దిలీప్ రాజా కోరారు. ఈ మేరకు ఆయన శనివారం బాపట్ల జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిని కలసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లో సినీ పరిశ్రమ అభివృద్ధిపై దృష్టి సారించిన నేపధ్యంలో సూర్యలంక బీచ్ లో సినిమా షూటింగులు చిత్రీకరించు కోవడానికి తగిన మౌలిక సదుపాయాలను కల్పించవలసిందిగా జిల్లా కలెక్టర్ ను కోరారు. సినిమాల చిత్రీకరణకు అందమైన లోకేషన్లు సూర్యలంకలో ఉన్న నేపథ్యంలో చిత్రీకరణకు వచ్చే నటీనటులకు సాంకేతిక నిపుణులకు వసతి సౌకర్యంతో పాటుగా షూటింగ్ చేయటానికి రెండు గృహాలను ఆర్టు డైరెక్టర్లకు ఏర్పాటు చేయవలసిందిగా దిలీప్ రాజా కోరారు. జిల్లా కలెక్టర్ ను కలిసిన వారిలో సినీ దర్శకులు అచ్చన కిషోర్, శ్రీనివాస యాదవ్, మణి వరుణ్, నరేష్ దోనె ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి



(మొదటి పేజీ తరువాయి)

స్థిరమైన ప్రభుత్వంతోనే సుస్థిరమైన అభివృద్ధి సాధ్యమవుతుంది. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 64 లక్షల మందికి ఏడాదికి రూ. 33 వేల కోట్లు వెచ్చిస్తోంది ఏపీ ప్రభుత్వమే. గత ప్రభుత్వంలో ముక్కుతూ మూలుగుతూ పింఛన్లు ఇచ్చారు. రూ. 200 పింఛన్ని రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ.4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమ్యేన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ఎన్నికల్లో చెప్పిన విధంగా సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తున్నాం. మే నెల నుంచి ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అందరికి తల్లికి వందనం అందిస్తున్నాం. ప్రజలు పనుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వాట్సాప్ గవర్నెన్స్ తెచ్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా మధ్యతరగతి కుటుంబాలకు బీమా కల్పిస్తున్నాం. రైతు భరోసా కింద రూ. 20 వేలు ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతుల ఖాతాల్లో డబ్బు జమ చేస్తున్నాం. గత ఐదేళ్లలో ఎక్కడ చూసినా గుంతలే. నూటికి 85 శాతం రోడ్లలో గుంతలు లేకుండా చేసిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదే. గతంలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా నేను చేసిన పనుల వల్ల దేశంలో అత్యధిక తలసరి ఆదాయం తెలంగాణ నుంచి వస్తోంది. గత ఐదేళ్లూ అభివృద్ధి అన్న మాట లేకపోవడంతో దక్షణ భారతదేశంలో తక్కువ తలసరి ఆదాయం వచ్చే రాష్ట్రంగా ఏపీ నిలిచింది.

**స్వచ్ఛాంధ్ర కోసం ప్రతి ఒక్కరూ కంకణం కట్టుకోవాలి** గత పాలకుడు ఐదేళ్లలో కనీసం మట్టి కూడా తీయలేదు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను మనకు వారసత్వంగా ఇచ్చారు. స్వచ్ఛత, పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం ఉద్యమం చేయాలి. తణుకులో కూరగాయల మార్కెట్ చూశాను. మిగిలిన కూరగాయలు అక్కడే ఉంచడంతో కుళ్లి పోయి పరిసరాలు కలుషితం అవుతున్నాయి. వేస్ట్ టూ ఎనర్జీ కింద కంపోస్ట్ తయారు చేసే టెక్నాలజీ వచ్చింది. రోజుకు ఒక టన్ను చెత్త వేస్తే కంపోస్టు తయారవుతుంది. నేను ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం పెట్టాను. సమాజం కోసం పనిచేయండి. మన ఆరోగ్యం కాపాడే మున్సిపల్ కార్మికులను నా పక్కన కూర్చోబెట్టుకున్నాను. వారిని ప్రతి ఒక్కరూ గౌరవించాలి. మన్సిపల్ కార్మికులను ఆదుకునే బాధ్యత మేము తీసుకుంటాము. ఇంట్లో చెత్త బయట వేసి పరిసరాలు కలుషితం చేయొద్దు. పొడి చెత్త, తడి చెత్త రెంటినీ వేరు చేస్తే ఎంతో ఉపయోగపడతాయి. గుర్రపు డెక్క నుంచి కూడా బ్యాగులు, ఎరువులు తయారు చేసే పరిస్థితికి వచ్చాం. బ్యాగులు కూడా తయారుచేస్తున్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం నిషేధం కార్యక్రమంపై ప్రజల్లో మరింత చైతన్యం కలిగించేందుకు ముందుకొచ్చిన వారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ప్లాస్టిక్ పెను భూతం. ప్రకృతిని నాశనం చేస్తోంది. ప్లాస్టిక్ తినడంతో శ్వాసకోశ వ్యాధులు, క్యాన్సర్లు వస్తున్నాయి. ఒకప్పుడు పంజాబ్ రాష్ట్రం దేశానికి అన్నం పెట్టింది. కానీ వారు పండించే పంటకు రసాయన ఎరువులు కొట్టడంతో అవి తింటున్న ప్రజలు క్యాన్సర్ బారిన పడుతున్నారు. నేడు ప్రతి రోజూ పంజాబ్ నుంచి ఢిల్లీకి క్యాన్సర్ రోగులతో ఒక ట్రైన్ వస్తోందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. మా అత్తగారు క్యాన్సర్ తో చనిపోయారు. ఆవిడ పేరుతో బసవ తారకం క్యాన్సర్ ఆస్పత్రిని నెలకొల్పి వైద్య సేవలు అందిస్తున్నాము. క్యాన్సర్ నివారణపై ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుణ్ణి సలహాదారుగా నియమించాం.




**అక్టోబర్ 2 తర్వాత ఆకస్మిక తనిఖీలు చేస్తా**

మళ్లీ 95 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. అక్టోబర్ 2 తర్వాత రాష్ట్రమంతటా ఆకస్మిక తనిఖీలు చేస్తాను. మీ ఊరికి వచ్చే విషయం కేవలం రెండు, మూడు గంటల ముందే తెలుస్తుంది. ఎమ్మెల్యేలు పరుగెత్తాల్సి వస్తుంది. సమైక్యాంధ్రలో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమం దేశంలోనే మొదటిసారిగా నేను ప్రారంభించాను. . ప్రధాని మోదీ ఆదేశాల ప్రకారం స్వచ్ఛ భారత్ నివేదిక ఇచ్చాను. నా ఆశయం ఒకటే స్వచ్ఛమైన ఏపీ తయారుచేయాలి. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర మా లక్ష్యం. విశాఖ ,గుంటూరులో 30 మెగావాట్ల రెండు వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లు నెల్లూరు, రాజమండ్రిలో రూ.700 కోట్లతో 22 మెగావాట్ల విద్యుత్ తయారుచేసే ప్లాంట్లు పెడుతున్నాం. రాష్ట్రంలో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త రోడ్లపై ఉంది. అందులో 51 లక్షల చెత్త తొలగింపు పూర్తయింది. అక్టోబర్ 2 నాటికి ఎక్కడా చెత్త లేకుండా చేసేందుకు మంత్రి నారాయణ పనిచేస్తున్నారు. 2027 నాటికి 100 శాతం మురుగునీటిని శుద్ధి చేసి వ్యవసాయానికి వాడుతాం. ఒకప్పుడు మరుగుదొడ్లు ఉండేవి కాదు. మహిళల ఆత్మ గౌరవం పేరుతో కొత్తవి నిర్మించాం. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 4 లక్షల 60 వేల మరుగుదొడ్లు మంజూరు చేశాం. అందులో 72 వేల మరుగుదొడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పట్టణాలు, మండల హెడ్ క్వార్టర్స్ లో కమ్యూనిటీ టాయిలెట్స్ నిర్మిస్తాం.



**ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంకులు**

స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి విభాగానికి పెర్మామెన్స్ ఇండికేటర్ ర్యాంకింగ్స్ తయారుచేశాం. మున్సిపల్ శాఖకు 20 పాయింట్లు , పంచాయతీ రాజ్ కు 28 పాయింట్లు, ఎడ్యుకేషన్ కు 14 పాయింట్లు, టూరిజంకు 11 పాయింట్లు, ఇండస్ట్రీస్కు 13 పాయింట్లు, హాస్టల్స్ కు 11 పాయింట్లు , ఎండోమెంట్ కు 11 పాయింట్లు , ఆస్పత్రులకు 9 పాయింట్లు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ కు 5 పాయింట్లు, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లకు 7 పాయింట్లు, మార్కెట్స్ కు 9 పాయింట్లు, హైవేస్ కు 3 పాయింట్లు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు 7 పాయింట్లు చొప్పున ఇచ్చాం. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ లో జిల్లాల ప్రోగ్రస్ గమనిస్తే.... ఎన్టీఆర్ జిల్లా 134 పాయింట్లు, అనాకపల్లి జిల్లా 131 పాయింట్లు , తిరుపతి 128 పాయింట్లు, విశాఖ 127 పాయింట్లు, అనంతపురం 123 పాయింట్లు, కాకినాడ 121 పాయింట్లు, గుంటూరు 119 పాయింట్లు, ఈస్ట్ గోదావరి 118 పాయింట్లు,







పల్నాడు 117 పాయింట్లు, అన్నమయ్య 115 పాయింట్లు, అంబేద్కర్ కోనసీమ 115 పాయింట్లు, శ్రీకాకుళం 113 పాయింట్లు, వైఎస్సార్ 113 పాయింట్లు, బాపట్ల 111 పాయింట్లు, ఏలూరు 108 పాయింట్లు, కర్నూలు 104 పాయింట్లు, నంద్యాల 102 పాయింట్లు, సత్యసాయి 102 పాయింట్లు, పార్వతీపురం 100 పాయింట్లు, పొట్టి శ్రీరాములు 100 పాయింట్లు, విజయనగరం 100 పాయింట్లు, కృష్ణా 99 పాయింట్లు, ప్రకాశం 99 పాయింట్లు, వెస్ట్ గోదావరి 97 పాయింట్లు , చిత్తూరు 91 పాయింట్లు, అల్లూరు సీతారామరాజు 68 పాయింట్లు వచ్చాయి. ఐవీఆర్ ఎస్ ద్వారా అందరి పనితనాన్ని ఎప్పటికప్పుడు తెలుసుకుంటాను. జపాన్ వంటి దేశాల్లో రోడ్డుపై చెత్త వేయరు. మనకూ అలాంటి అలవాట్లు రావాలి. మున్సిపల్ శాఖలో వివిధ పనుల నిమిత్తం...పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ద్వారా రూ. 150 కోట్లు గ్రాంట్ గా అందబోతున్నాయి.

**తణుకులో పలు అభివృద్ధి కార్యక్రమాలు**

తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణ డైనమిక్ లీడర్. తణుకులో పలు అభివృద్ధి పనులకు నిధులు కావాలని అడిగారు. తప్పకుండా మంజూరు చేస్తాం. ఇక తణుకు అనగానే ప్రముళఖ పారిశ్రామికవేత్త ముళ్లపూడి హరిశ్చంద్రప్రసాద్ గారిని మనం గుర్తుచేసుకోవాలి. ఆయన తణుకు మున్సిపాలిటీకి ఎన్నో సేవలు చేశారు. ఈ నియోజకవర్గ ప్రజలు టీడీపీకి ఎక్కువ సార్లు పట్టం కట్టారు. అయితే....తణుకు అనగానే టీడీఆర్ బ్రాండ్లు గుర్తొస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. అంతకుముందు తణుకు కూరగాయల హోల్ సేల్ మార్కెట్ ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. వ్యాపారం జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి ఎన్టీఆర్ పార్కులో చెత్తను ఊడ్చారు.. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు.

## ప్రభ బండ్ల జాతర కోసం రాత్రంతా జాగరణ చేసిన 600 మంది పోలీసులు



హైదరాబాద్: హోలీ పర్వదినాన వరంగల్ జిల్లాలో నిర్వహించే కొమ్మాల జాతర ఫుల్ ఫేమస్.. కానీ ఆ జాతరలో రాజకీయ ప్రభ బండ్ల ఆధిపత్య ప్రదర్శన హై టెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. రెండు దశాబ్దాల తర్వాత మూడు ప్రధాన రాజకీయ పార్టీల ప్రభబండ్లు ఎవరికి వారు ఆధిపత్యాన్ని ప్రదర్శించారు. అధికార పార్టీలో మూడు నేతలు గ్రూప్ వార్ తో సై అంటే సై అని ప్రభలతో పోటీపడ్డారు. బీఆర్ఎస్, బీజేపీ కూడా తగ్గేదే లే అన్నట్లు ప్రభలను ప్రదర్శించారు. జాతర ప్రశాంతంగా నిర్వహించడం కోసం 600 మంది పోలీసులకు జాగరణ చేయాల్సి వచ్చింది.హోలీ పౌర్ణమి రోజు వరంగల్ జిల్లా గీసుకొండ మండలం కొమ్మాల లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మహా వైభవంగా జాతర జరుగుతుంది. ఈసారి కూడా ఆనవాయితీ ప్రకారం వైభవంగా జాతర నిర్వహించారు.. జాతరకు వేలాదిమంది ప్రజలు తరలి వచ్చారు. లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకుని పులకరించి పోయారు. అయితే జాతర సందర్భంగా రాజకీయ పార్టీల ప్రభ బండ్ల ప్రదర్శన టెన్షన్ వాతావరణాన్ని క్రియేట్ చేసింది. కాంగ్రెస్ పార్టీకి చెందిన మూడు వర్గాలు ఉద్రిక్తతకు కారకులయ్యారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి %జం% మంత్రి కొండా సురేఖ భర్త కొండా మురళి, ఆలయ చైర్మన్ ఇనుగాల వెంకటరామిరెడ్డి ఈ ముగ్గురు నేతల వర్గాలు పోటాపోటీగా ఆధిపత్య ప్రదర్శనకు దిగారు. బారీ ప్రభలతో జాతరకు ఫుల్ జోష్ తీసుకువచ్చారు. ఇందులో కొండా %జం% రేవూరి రెండు వర్గాలు పోటీ పడడంతో డీ అంటే డీ అన్నట్లుగా అక్కడ పరిస్థితి మారింది.. పోలీసులు రంగంలోకి దిగి అల్లర్లు జరగకుండా అదుపు చేశారు.పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి స్వయంగా ప్రభ బండి నడుపుకుంటూ జాతరకు తరలివచ్చారు. మరోవైపు కొండా మురళి తన అనుచర వర్గంతో హడావుడి చేశారు. ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జాతరలో హై టెన్షన్ క్రియేట్ అయ్యేలా చేశారు. మరోవైపు బీఆర్ఎస్ పార్టీకి చెందిన ప్రభలు కూడా తగ్గేదెలే అన్నట్లుగా భారీ ఎత్తున తరలి వచ్చాయి. చుట్టుపక్కల గ్రామాల నుండి తరలివచ్చిన బీఆర్ఎస్ ప్రభలు కొమ్మల జాతరలో ఆలయం చుట్టు ప్రదక్షిణలు చేసి హల్చల్ చేశారు. అయితే ఈ ప్రధాన రాజకీయ పార్టీల ప్రభావాలు ఇక్కడ ఇదురుపడకుండా పోలీసులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంతో అల్లర్లు జరగకుండా ప్రదర్శన ప్రశాంతంగా ముగిసింది. ఎప్పుడు కనిపించని బీజేపీ కూడా ఈసారి మేం కూడా తగ్గేది లేనట్టుగా ప్రభబండ్లతో కదిలి వచ్చి ఇక్కడ ఆధిపత్య ప్రదర్శనకు దిగారు. బీజేపీ ప్రభలు కూడా కొమ్మాల జాతరలో హల్చల్ చేశాయి..అయితే గతంలో ఈ ప్రభ బండ్ల ప్రదర్శన సందర్భంగా హత్యల వరకు దారి తీయడంతో పోలీసులు కొంతకాలం నిషేధం విధించారు. ఆ తర్వాత మళ్లీ గత జాతర నుండి రాజకీయ పార్టీల సందడి మొదలైంది. ఈసారి ఎవరికి వారు తగ్గేదెలే అన్నట్లుగా పోటాపోటీగా ప్రభలతో తరలిరావడం ఉద్రిక్తతకు దారి తీసింది.. ఆధిపత్య ప్రదర్శనకు కొమ్మాల జాతర వేదికయింది.రాజకీయ ప్రభల ఆధిపత్య ప్రదర్శనతో హై టెన్షన్ వాతావరణ నెలకొంది. రాత్రంతా పోలీసులకు ఈ జాతర జాగరణ మిగిల్చింది. ఎట్టకేలకు జాతర ప్రశాంతంగా ముగియడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. మార్చి 18వ తేదీన ఈ ఉత్సవాలు ముగియనున్నాయి.

## చేపల వేటకు వెళ్లిన జాలరి.. కాసేపటికి బరువెక్కిన వల.. అందులో ఏముందో తెలుసా..



హైదరాబాద్: మత్స్యకారుల వృత్తి చేపలను పట్టి.. వాటిని మార్కెట్లో విక్రయించి జీవనోపాధిని పొందడం. ప్రతీ రోజు వాళ్లు వల వేయనిదే.. ముద్ద నోట్లోకి వెళ్లదు. ఇలా ఆ గ్రామంలో ఓ జాలరీ ఉదయాన్నే చేపలు పట్టేందుకు వలను రెడీ చేసుకున్నాడు. చెరువు వద్దకు బయలుదేరాడు. వలను చెరువులోకి విసిరాడు. చాలా సేపటి వరకు ఎలాంటి చేపలు పడలేదు. కొద్దిసమయం తర్వాత వల బరువు ఎక్కింది. అయితే దీనిని బయటకు లాగి చూశాడు.. అది చూసి షాక్ అయ్యాడు. . అసలు అక్కడ ఏంజరిగింది..? తెలుసుకోండి.పండగ పూట ఓ మత్స్యకారుడికి ఊహించని షాక్ తగిలింది. హోలీ పండుగ సందర్భంగా తన వృత్తిలో భాగంగా.. రోజూ చెరువులో చేపల వేటకు వెళ్లే ఒక జాలరికి ఊహించని షాక్ తగిలింది. ప్రతి రోజు మాదిరిగానే.. జాలర్లు తమ వలలను సిద్ధం చేసుకొని చేపల వేటకు వెళ్లారు. రోజూ మాదిరిగానే ఆ రోజు కూడా చెరువు వద్దకు చేరుకున్నారు. ఓ జాలరి చెరువులోకి వల విసిరాడు. కాస్త సమయం గడిచిన తర్వాత.. తన వల బరువెక్కినట్లుగా అనిపించడంతో ఆశగా వలను బయటకి లాగాడు.అతడు లాగుతున్న క్రమంలో చాలా చేపలు పడి ఉంటాయి.. అందుకే ఇంత బరువుగా ఉంది అని అనుకున్నాడు. కానీ వలను బయటకు తీసి.. అందులో చూడగా.. వణికిపోయాడు. వలలో పడినది చేపలు కాదు.. ఒక భారీ కొండచిలువ. వెంటనే అతడు అక్కడ నుంచి పారిపోయాడు. ఈ ఘటన తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కొండాపురంలో ఊరచెరువు వద్ద ఓ జాలరికి ఎదురైంది.అక్కడ నుంచి వెళ్లిపోయిన అతడు విషయం గ్రామంలోని కొంత మందికి చెప్పాడు. దీంతో ఈ విషయం ఊరంతా చక్కర్లు కొట్టింది. గ్రామస్థులు జాలరితో కలిసిపోతూ.. చెరువు వద్దకు చేరుకున్నారు. కొండచిలువను చూసేందుకు ఒకే చోట పెద్ద సమూహం ఏర్పడింది. గమనించాల్సింది ఏమిటంటే.. ఇలాంటి సంఘటనలు ఇప్పటికే పలుమార్లు చోటు చేసుకున్నాయి. చేపల వేటకి వెళ్లిన జాలర్లకు అరుదుగా భారీ ఆదాయాలు చేకూర్చే చేపలు చిక్కుతూ ఉంటాయి. కానీ.. వాటితో పాటు పాములు, కప్పలు, తాబేళ్ల వంటి పెద్ద పర్యావరణ జంతువులు కూడా వలలో చిక్కుకుంటున్నాయి. ఇంతకు ముందు కూడా.. ఒక వ్యక్తి వల వేస్తే, ఆ వలలో ఏకంగా మొసలిని కూడా చూసి షాక్‌కు గురయ్యాడు. అయితే.. పాములు లేదా ఇతర పర్యావరణ జంతువులు చిక్కుకున్నప్పుడు.. అవి బాగా గాయపడి వాటిని తిరిగి నీళ్లలో వదిలేయడం సాధారణం. కొన్ని సందర్భాల్లో.. అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించి, వారు వాటిని సురక్షిత ప్రాంతాలకు తీసుకెళ్లి వదిలేస్తారు.

# ఏపీలో రేషన్‌కార్డులు ఉన్నవారికి శుభవార్త.. వచ్చే నెల 1 నుంచి పక్కా, ఎన్నాళ్లకెన్నాళ్లకు



అమరావతి : ఏపీలో రేషన్ కార్డులు ఉన్నవారికి ప్రభుత్వం తీపికబురు చెప్పింది. వచ్చే నెల నుంచి కందిపప్పు ఇచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. గత రెండు, మూడు నెలలుగా రేషన్‌లో కందిపప్పు అందడం లేదు.. ఏప్రిల్ నుంచి రేషన్‌లో కందిపప్పు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. కందిపప్పు తగినన్ని లేవంటున్నారు.. పొరుగు రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకోవాల్సిన పరిస్థితులు ఉన్నాయి అంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రేషన్ కార్డులు ఉన్నవారికి ఊరట దక్కే అవకాశం ఉంది. రెండు, మూడు నెలలుగా రేషన్‌కార్డులు ఉన్నవారికి కందిపప్పు సరిగా అందడం లేదు. దీంతో అధికారులు కందిపప్పు అంశంపై ఫోకస్ పెట్టారు. వచ్చే నెల (ఏప్రిల్)లో కందిపప్పు పంపిణీని క్రమబద్ధీకరించడానికి ఉన్నత స్థాయిలో చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మూడు జిల్లాల్లోనే కంది పండుతోంది.. ప్రభఉత్వం వారి నుంచి సేకరించి రాష్ట్రమంతటా సరఫరా చేయాల్సి ఉంది. కంది రైతులు పంటను బహిరంగ మార్కెట్‌లో ఎక్కువ ధర పలుకుతోందని ప్రభుత్వానికి కాకుండా వ్యాపారులకు అమ్మేస్తున్నారు. ఈ కారణంగా కందిపప్పు నిల్వలు సరిపోవడం లేదు.. మహారాష్ట్రం నుంచి కందిపప్పు తెప్పించి ఇస్తున్నారు. అయితే వచ్చే నెల నుంచి కందిపప్పు పంపిణీని క్రమబద్ధీకరిస్తా రన్న ఆశాభావంతో ఉన్నారు అధికారులు. జనవరి, ఫిబ్రవరి నెలల్లో ముందుగా డీడీలు కట్టిన డీలర్లకు కందిపప్పు సరఫరా చేసినా.. సుమారు 50 శాతం మందికి అందింది. మార్చి నెలలో మాత్రం కుదరలేదు.గతేడాది నవంబరు, డిసెంబరు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు ఉన్నవారికి డిపోల ద్వారా పూర్తి స్థాయిలో బియ్యం, పంచదారతో పాటు కందిపప్పు పంపిణీ చేశారు. జనవరిలో కందిపప్పు పప్పు పంపిణీ అంతంతమాత్రంగానే జరిగింది. మార్చిలో పంచదార, బియ్యం మాత్రమే ఇచ్చారు.. అసలు రేషన్ డిపోలకు కందిపప్పు రాకపోవడంతో పంపిణీ జరగడం లేదు. రేషన్ షాపుల్లో కిలో కందిపప్పు రూ.67కే ఇస్తుండగా.. బహిరంగ మార్కెట్‌లో ధర రూ.120 నుంచి రూ.160 వరకు ఉంటోంది. ఫిబ్రవరిలో కందిపప్పు పంపిణీ నిలిచిపోగా మార్చి నెలలోనైనా ఇస్తారని భావించారు.. కానీ ఈ నెలలో కూడా పంపిణీ చేయలేకపోయారు. సామాన్యులకు కందిపప్పు ధరలు భారంగా మారాయి.. అందుకే రేషన్ షాపుల ద్వారా కందిపప్పును పంపిణీ చేయాలని కోరుతున్నారు. ఏప్రిల్‌లోనైనా అందించేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కార్డుదారులు కోరుతున్నారు.అంతేకాదు ప్రభుత్వం మారుతున్న ఆహారపు అలవాట్లకు తగిన విధంగా పేదలకు రాగులు, జొన్నలు ఇవ్వాలని నిర్ణయించిన సంగతి తెలిసిందే. అయితే రాగుల ఉత్పత్తి సరిపడా లేదు.. అందుకే రాయలసీమకు మాత్రమే రాగుల పంపిణీని పరిమితం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ జొన్నలు అందించేందుకు సిద్ధమయ్యారు. కొన్ని జిల్లాల్లో ప్రజలు జొన్నలు తీసుకోవడానికి ఇష్టపడటం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. గతేడాది అక్టోబరు నుంచి కందిపప్పు, గోధుమ పిండి సరఫరాను పునరుద్ధరి ంచారు. అయితే ఆ తర్వాత కందిపప్పు పంపిణీ ఆగిపోయింది. ఏప్రిల్ నెలలో సాధ్యమైనంత వరకు కందిపప్పును సరఫరా చేసేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.. మరి చూడాలి ఈ నెలైనా కందిపప్పు పంపిణీ చేయడం సాధ్యపడుతుంలో లేదో..

# వారిపై నాకు అనుమానం ఉంది.. వైఎస్ వివేకా హత్య కేసుపై కుమార్తె సునీత రెడ్డి సంచలన వ్యాఖ్యలు



అమరావతి : మాజీ మంత్రి వివేకా హత్య కేసులో ఇంకా తమకు న్యాయం జరగలేదంటున్నారు ఆయన కుమార్తె సునీత రెడ్డి. వివేకా వర్ధంతి సందర్భంగా పులివెందులలో నివాళులర్పించారు. 'వివేకా హత్యకు గురై ఆరేళ్లయింది.. ఈ కేసులో ఇంకా మాకు న్యాయం జరగలేదు. సీబీఐ కోర్టులో ట్రయల్ కూడా ప్రారంభం కాలేదు. నిందితుల్లో ఒకరు తప్ప మిగిలిన వాళ్లంతా బయట తిరుగుతున్నారు. ఈ కేసులో సీబీఐ మళ్లీ దర్యాప్తు మొదలు పెడుతుందని ఆశిస్తున్నా.ఈ కేసులో సాక్షులు అనుమానాస్పద రీతిలో చనిపోతున్నారు' అన్నారు. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి 6వ వర్ధంతి. పులివెందుల్లోని సమాధుల తోటలో తండ్రి సమాధి దగ్గర కుమార్తె వైఎస్ సునీతా రెడ్డి నివాళులు అర్పించారు. తన తండ్రి వివేకానందరెడ్డి హత్య జరిగి ఆరేళ్లయ్యిందని.. న్యాయం కోసం తాను పోరాడుతూనే ఉన్నానన్నారు. తన తండ్రి హత్య కేసులో ఒక్కరు తప్ప మిగిలిన అందరూ బయట హాయిగా తిరుగుతున్నారని.. ఈ కేసు విచారణ సరిగా జరగడం లేదని.. అసలు న్యాయం జరుగుతుందా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య గురించి ఎంతో పోరాడినా న్యాయం జరగడం లేదన్నారు.తన తండ్రి హత్య కేసులో నిందితుల కంటే తమకు , తమ కుటుంబానికే ఎక్కువ శిక్ష పడుతున్నట్లు అనిపిస్తోందని వ్యాఖ్యానించారు వైఎస్ సునీతారెడ్డి. సీబీఐ అధికారులు మళ్లీ విచారణ ప్రారంభించాలని భావిస్తున్నానని.. సాక్షులను, నిందితులను కాపాడే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని.. సాక్షులపై కొందరు ఒత్తిడి తెస్తున్నారని వ్యాఖ్యానించారు. 'సీబీఐ దర్యాప్తు ముందుకు సాగకుండా కొందరు మేనేజ్ చేస్తున్నారని అనుమానం ఉంది.. సాక్షుల వాంగ్మూలాలు వెనక్కి తీసుకోవాలని నిందితుల్లో కొందరు బెదిరిస్తున్నారు' అన్నారు. తన తండ్రి హత్య కేసులో కొంతకాలంగా వరుసగా సాక్షుల మరణాలపై కూడా తమకు అనుమానం ఉందన్నారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో న్యాయం జరిగేంత వరకు పోరాడుతూనే ఉంటాను అన్నారు. పులివెందులలో వివేకా వర్ధంతి కార్యక్రమం లో వైఎస్ సునీతతో పాటు అల్లుడు రాజశేఖర్‌రెడ్డి, వైఎస్ ప్రకాష్ రెడ్డి, ఇతర కుటుంబసభ్యులు నివాళు లు అర్పించారు.కడప జిల్లా పులివెందులలో 2019 మార్చి 15న తెల్లవారుజామున వైఎస్ వివేకా ఇంట్లోనే దారుణ హత్యకు గురయ్యాడు. ముందు గుండెపోటు అని రక్తపు వాంతులంటూ ప్రచారం జరిగింది. ఆ తర్వాత పరిణామాలు మారిపోయాయి.. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం సాధించింది.. ఈ కేసు విచారణను హైకోర్టు సీబీఐకి అప్పగించింది. ఈ క్రమంలో ఇటీవల వివేకా హత్యకేసుకు లింక్ ఉన్నవాళ్లు, సాక్షులు వరుసగా చనిపోవడం కలకలం రేపింది. ఈ అంశంపై వైఎస్ సునీత రెడ్డి అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# కాకినాడలో ఇద్దరు కొడుకుల్ని చంపి తండ్రి ఆత్మహత్య.. సూసైడ్ లెటర్‌లో కారణం ఏంటో తెలిసి అందరూ షాక్



అమరావతి : కాకినాడలో దారుణమైన ఘటన జరిగింది.. కంటికి రెప్పలా కాపాడాల్సిన కన్న తండ్రే కాలయముడిలా మారి ఇద్దరు కుమారుల్ని దారుణంగా కాళ్లు,చేతులు కట్టేసి నీళ్ల బకెట్టులో ముంచి, ఊపిరి ఆడకుండా చేసి హత్య చేశాడు. అనంతరం తానూ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. పోటీ ప్రపంచంలో తన పిల్లలకు భవిష్యత్తు లేదని.. అందుకే తన పిల్లల్ని చంపి తానూ ఆత్మహత్యకు పాల్పడుతున్నట్టు సూసైడ్ నోటు రాశాడు.కాకినాడలో దారుణం జరిగింది.. కన్న కొడుకుల్ని చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న ఘటన కలకలం రేపింది.. తీరని విషాదాన్ని నింపింది. పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడేనికి చెందిన వానపల్లి చంద్రకిషోర్ ఓఎన్‌జీసీలో ఉద్యోగి.. కాకినాడ జిల్లా వాకలపూడిలోని ఓఎన్‌జీసీ ఆఫీస్‌లో అసిస్టెంట్ అకౌంటెంట్‌గా పని చేస్తున్నాడు. కాకినాడలోని ఓ ఫ్లాట్‌లో భార్య తనూజ, కుమారులు జోషిల్, నిఖిల్‌తో ఉంటున్నారు. శుక్రవారం రోజు హోలీ కావడంతో చంద్రకిషోర్ భార్య, పిల్లలను తీసుకుని తన ఆఫీసులో వేడుకలకు హాజరయ్యారు. అనంతరం పిల్లలకు యూనిఫాం కొలతలు తీయించడానికి టైలర్ దగ్గరకు ఇద్దరు పిల్లల్ని తీసుకెళ్తున్నానని భార్యను అక్కడే ఉండమని చెప్పాడు.భార్యకు పది నిమిషాల్లో వస్తానని చెప్పి అక్కడి నుంచి వెళ్లాడు. ఎంతసేపటికీ భర్త తిరిగి రాకపోవడంతో భార్య తనూజకు అనుమానం వచ్చింది. భర్తకు ఫోన్ చేసినా ఎత్తకపోవడంతో తనూజ తోటి ఉద్యోగులతో కలిసి ఇంటికి వెళ్లారు. అక్కడ ఇంటి కిటికీలోంచి చూడగా, భర్త ఫ్యాన్‌కు ఉరి వేసుకుని చనిపోయి కనిపించాడు.. వెంటనే తలుపులు బద్దలు కొట్టి లోపలికి వెళ్లి చూశారు. ఇద్దరు కుమారుల కాళ్లూ చేతులకు కట్లతో నిండా నీళ్లు ఉన్న బకెట్‌లలో తలలు మునిగిపోయి కనిపించాయి. భర్త, ఇద్దరు పిల్లలు చనిపోవడాన్ని చూసి భార్య అక్కడే కుప్పకూలారు. ఘటనా స్థలంలో సూసైడ్ నోట్ దొరికింది.ఆ నోట్‌లో 'ప్రస్తుత పోటీ ప్రపంచంలో పిల్లలు పోటీ పడలేక పోతున్నారు.. వారికి భవిష్యత్తు లేదు, అందుకే ఇద్దరు పిల్లలను చంపి నేను కూడా చనిపోతున్నాను' అని చంద్రకిషోర్ రాసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు ఆ సూసైడ్ నోట్‌ను స్వాధీనం చేసుకున్నారు. తన తమ్ముడికి ఆర్థిక ఇబ్బందులేమీ లేవని.. ఆస్తులు ఉన్నాయని, ఆత్మహత్య చేసుకునేంత పిరికివాడు కాదని మృతుడి సోదరుడు అంటున్నారు. అయితే చంద్రకిషోర్ ఇద్దరు పిల్లలు సరిగా చదవడం లేదంటూ ఇటీవలే మరో స్కూల్‌కు మార్చినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. చంద్రకిషోర్ పిల్లల్ని చంపి ఆత్మహత్య చేసుకోవడానికి కారణాలపై ఆరా తీస్తున్నారు. పోస్ట్‌మార్టమ్ కోసం మృతదేహాలను ఆస్పత్రికి తరలించారు.

# ఫిర్యాదు చేసేందుకు వస్తే ఇంత దారుణమా..



న్యూఢిల్లీ : ఉత్తరప్రదేశ్‌లో జరిగిన అమానుష ఘటన ఒకటి వెలుగులోకి వచ్చింది. లక్నోలో పోలీసులు ఒక న్యాయవాదితో దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు వచ్చాయి. ఆ న్యాయవాది తోటి న్యాయవాది తరపున వాదించడానికి వెళ్ళాడు. అక్కడ అతనిపై దాడి చేసిన పోలీసులు, అతని బంగారు గొలుసును లాక్కున్నారు. పోలీసులు తనను బలవంతంగా మూత్రం తాగించారని బాధితుడు న్యాయవాది ఆరోపించారు. ఈ ఘటన విభూతి ఖండ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఆ తర్వాత న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్‌కు చేరుకోవడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఇందిరా గాంధీ ప్రతిస్థాన్ కూడలి వద్ద ట్రాఫిక్‌ను అడ్డుకుని నిరసన తెలిపారు.ఈ సంఘటనకు సంబంధించిన వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. శుక్రవారం నాడు తాను హోలీ జరుపుకున్న తర్వాత ఇంట్లో కూర్చున్నప్పుడు తన స్నేహితుడు న్యాయవాది అమిత్ గుప్తా నుంచి ఫోన్ వచ్చిందని బాధితుడు న్యాయవాది సౌరభ్ వర్మ తెలిపాడు. పోలీసులు తనతో దుర్భాషలాడుతున్నారని కేసు పెట్టడానికి విభూతి ఖండ్ పోలీస్ స్టేషన్‌కు వచ్చానని ఆయన తనకు తెలియజేశారు. ఆ తర్వాత సౌరభ్ మరో తోటి న్యాయవాది రాహుల్ పాండేతో కలిసి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు.సౌరభ్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నప్పుడు అక్కడ చాలా మంది పోలీసులు కూర్చున్నారని, వారిలో కొందరు యూనిఫాం ధరించారని, మరికొందరు యూనిఫాం లేకుండా ఉన్నారని చెప్పారు. ఈ పోలీసులు వారిద్దరితో దురుసుగా ప్రవర్తించడం, దుర్భాషలాడటం ప్రారంభించారు. తాను న్యాయవాదినని చెప్పినప్పుడు, అతన్ని మరింతగా తిట్టారని, హోలీ పేరుతో అతను మెడలో ధరించిన బంగారు గొలుసును కూడా పోలీసులు లాక్కున్నారని పేర్కొన్నాడు. అతని ముఖం మీద మూత్ర విసర్జన చేశారని బాధిత న్యాయవాది ఆరోపించారు.ఈ సంఘటన గురించి సమాచారం అందుకున్న తర్వాత, పెద్ద సంఖ్యలో న్యాయవాదులు పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. ఆ తర్వాత పోలీసులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిందితులైన పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ న్యాయవాదులు కూడలిని దిగ్బంధించారు. దీని కారణంగా అక్కడ చాలా సేపు ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. గొడవ గురించి సమాచారం అందిన వెంటనే, సీనియర్ పోలీసు అధికారులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చివరికి న్యాయవాదులను శాంతింపజేయడంతో గొడవ సద్దుమణిగింది.న్యాయవాది సౌరభ్ వర్మ ఫిర్యాదు మేరకు, విభూతిఖండ్ పోలీస్ స్టేషన్‌లో 9 మంది పోలీసులు, కొంతమంది గుర్తుతెలియని పోలీసులపై కేసు నమోదు చేసినట్లు పోలీసు ఉన్నతాధికారి తెలిపారు.

# తిరుమలలో అరుదైన దివ్యక్షేత్రం- రోజూ దర్శించలేం




అమరావతి : తిరుమలలో భక్తుల రద్దీ నెలకొంది. శుక్రవారం నాడు 63,987 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వారిలో 26,880 మంది తలనీలాలు సమర్పించారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆ ఒక్క రోజే హుండీ ద్వారా 2.88 కోట్ల రూపాయల ఆదాయం తిరుమల తిరుపతి దేవస్థానానికి అందింది.వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో అన్ని కంపార్ట్‌మెంట్లూ భక్తులతో నిండిపోయాయి. ట్రావెలర్స్ బంగళా వరకూ క్యూలైన్ ఏర్పడింది. టోకెన్ లేని భక్తులకు శ్రీవారి సర్వదర్శనానికి 18 నుంచి 20 గంటల సమయం పట్టింది. కంపార్ట్‌మెంట్లు, క్యూ లైన్లల్లో ఉన్న వారికి టీటీడీ సిబ్బంది అన్నప్రసాదం, మజ్జిగ, మంచినీరు, అల్పాహారాన్ని పంపిణీ చేశారు.కాగా- తిరుమలలో కుమారధార- పసుపుధార తీర్థ ముక్కోటి ఉత్సవాలు శాస్త్రోక్తంగా ముగిశాయి. శుక్రవారం తెల్లవారు జామున 5 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే కుమారధార తీర్థాన్ని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. కుమారధారంలో పుణ్యస్నానాలను ఆచరించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయానికి వాయవ్య దిశలో ఉంది కుమారధార తీర్థం. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా శేషాచలం ప్రకృతి సౌందర్యం మధ్య భక్తులు కుమారధార తీర్థ ముక్కోటిని దర్శించారు. కుమారధార సందర్భంగా ఈ మార్గంలో టీటీడీ ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవకులు, పోలీసులు భక్తుల భద్రతను పర్యవేక్షించారు.భక్తులకు శ్రీవారి సేవకులు అల్పాహారాన్ని అందించారు. పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, మంచినీటి వసతిని టీటీడీ అధికారులు కల్పించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు.అధిక బరువు, ఆస్తమా, గుండె సంబంధిత సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారు, చిన్నపిల్లలు, వృద్ధుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని అటవీ మార్గంలో ఈ తీర్థానికి నడిచి వెళ్లడానికి అనుమతించ లేదు. గోగర్భం నుండి పాపవినాశనం వరకు ఆర్టీసీ బస్సుల్లో మాత్రమే భక్తుల్న వెళ్లగలిగారు.అదే రోజున తిరుమలలో హోలీ పౌర్ణమి గరుడ సేవ వైభవంగా జరిగింది. శుక్రవారం సాయంత్రం 7 నుండి రాత్రి 9 గంటల వరకు సర్వాలంకార భూషితుడైన శ్రీమలయప్ప స్వామి వారు గరుడవాహనారూఢుడై నాలుగు తిరుమాడ వీధుల్లో విహరించారు. భక్తులనుకటాక్షించారు.టీటీడీ అర్చకులు శాస్త్రోక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# తిరుమల శ్రీవారి భక్తులకు గుడ్‌న్యూస్.. దర్శనం టికెట్లు, గదులు, ఆర్జిత సేవలు బుక్ చేస్కోండి

అమరావతి : తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిత్యం వేలాదిమంది భక్తులు తరలివస్తుంటారు. అయితే భక్తుల కోసం టీటీడీ ప్రతి నెలా ఆన్‌లైన్‌లో దర్శన టికెట్లు, ఆర్జితసేవా టికెట్లు, వసతి గదులు విడుదల చేస్తున్నారు. అయితే టీటీడీ మరోసారి దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, గదుల్ని విడుదల చేయనుంది. జూన్ నెల కోటాకు సంబంధించి టికెట్లను టీటీడీ విడుదల చేస్తోంది.తిరుమల శ్రీవారి దర్శన టికెట్లు, ఆర్జిత సేవా టికెట్లు, వసతి గదుల ఆన్‌లైన్ కోటాను ప్రతి నెలా టీటీడీ విడుదల చేస్తున్న సంగతి తెలిసిందే.. జూన్ నెలకు సంబంధించిన కోటాను విడుదల చేయనుంది. తిరుమల శ్రీవారికి సంబంధించిన సుప్రభాతం, తోమల, అర్చన, అష్టదళ పాదపద్మారాధన సేవల జూన్ నెల కోటాను మార్చి 18న ఉదయం 10 గంటలకు టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేస్తుంది. ఈ సేవా టికెట్ల లక్కీ డిప్ రిజిస్ట్రేషన్ కోసం మార్చి 18 నుంచి 20వ తేదీ ఉదయం 10 గంటల వరకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవచ్చు. లక్కీ డిప్ ద్వారా ఈ టికెట్లు పొందిన భక్తులు మార్చి 20 నుండి 22వ తేదీ మధ్యాహ్నం 12 గంటల లోపు సొమ్ము చెల్లిస్తే వారికి టికెట్లు మంజూరవుతాయి.మార్చి 21న ఉదయం 10 గంటలకు కళ్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవా టికెట్ల జూన్ నెల కోటాను విడుదల చేస్తారు. మార్చి 21న మధ్యాహ్నం 3 గంటలకు వర్చువల్ సేవలు, వాటి దర్శన స్లాట్లకు సంబంధించిన మే నెల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 22న ఉదయం 10 గంటలకు జూన్ నెలకు సంబంధించిన అంగప్రదక్షిణం టోకెన్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 22వ తేదీ ఉదయం 11 గంటలకు శ్రీవాణి ట్రస్టు టికెట్లకు సంబంధించిన మే నెల ఆన్ లైన్ కోటాను టీటీడీ విడుదల చేయనుంది. మార్చి 22న మధ్యాహ్నం 3 గంటలకు వయోవృద్ధులు, దివ్యాంగులు, దీర్ఘకాలక వ్యాధులు ఉన్నవారు తిరుమల శ్రీవారిని దర్శించుకునేందుకు వీలుగా జూన్ నెల ఉచిత ప్రత్యేక దర్శనం టోకెన్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది.మార్చి 24న ఉదయం 10 గంటలకు జూన్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శన టికెట్ల కోటాను టీటీడీ ఆన్‌లైన్‌లో విడుదల చేయనుంది. మార్చి 24న మధ్యాహ్నం 3 గంటలకు తిరుమల, తిరుపతిలలో జూన్ నెల గదుల కోటాను ఆన్‌లైన్‌లో విడుదల చేస్తారు. https://ttdevasthanams.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా మాత్రమే శ్రీవారి ఆర్జితసేవలు, దర్శన టికెట్లు బుక్ చేసుకోవాలి. తిరుమల శ్రీవారి భక్తులు నకిలీ వెబ్‌సైట్‌లను నమ్మొద్దని.. టీటీడీ అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రమే టికెట్లు బుక్ చేసుకోవాలని సూచిస్తున్నారు.



**తిరుమలలో ఘనంగా కుమారధార తీర్థ ముక్కోటి**

తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయానికి వాయవ్యదిశలో వెలసివున్న శ్రీ కుమారధార తీర్థ ముక్కోటి శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కుమారధార తీర్థ ముక్కోటికి విచ్చేసే భక్తులకు టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా తీర్థానికి విచ్చేసిన భక్తులకు శ్రీవారి సేవకుల సహకారంతో పాలు, కాఫీ, ఉప్మా, పొంగలి, సాంబారు అన్నం, పెరుగన్నం, పులిహోర, మజ్జిగ, తాగునీరు అందించారు. టీటీడీ విజిలెన్స్, పోలీస్, అటవీ విభాగాలు సమన్వయంతో పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఆరోగ్య విభాగం ఆధ్వర్యంలో అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసి వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించారు. ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రకృతి సౌందర్యాల నడుమ నిర్వహించే కుమారధార తీర్థముక్కోటిని దర్శించి, స్నానమాచరించడం భక్తులు ఒక ప్రత్యేక అనుభూతిగా భావిస్తారు. కుమారధార సందర్భంగా మార్గంలో చేసిన ఏర్పాట్లను అన్న ప్రసాదం, ఆరోగ్య విభాగం, అటవీశాఖ, విజిలెన్స్, శ్రీవారి సేవ, పోలీసు శాఖ అధికారులు పర్యవేక్షించారు.వరాహ, మార్కండేయ పురాణాల ప్రకారం ఒక వృద్ధ బ్రాహ్మణుడు శేషాచల గిరుల్లో ఒంటరిగా సంచరిస్తుండేవాడు.శ్రీ వేంకటేశ్వరస్వామి వారు ప్రత్యక్షమై "ఈ వయస్సులో చెవులు వినిపించవు, కళ్లు కనిపించవు.. అడవిలో ఏం చేస్తున్నావు" అని ప్రశ్నించారు. యజ్ఞయాగాలు ఆచరించి దైవరుణం తీర్చుకోవాలనే తలంపుతో ఉన్నాను అని వృద్ధుడు బదులిచ్చాడు. అనంతరం స్వామివారి సూచన మేరకు ఈ తీర్థంలో వృద్ధుడు స్నానమచరించగా 19 ఏళ్ల నవ యువకుడిగా మారిపోయాడు. ముసలి వయసు నుంచి కౌమార్యంలోకి మారిపోవడం వల్ల ఈ తీర్థానికి 'కుమార ధార' అనే పేరు వచ్చింది.పద్మ, వామన పురాణాల ప్రకారం దేవలోక సేనాధిపతి శ్రీ కుమారస్వామి రాక్షసుడైన తారకాసురిని సంహా రం తరువాత శాపవిమోచనం కోసం ప్రయత్నించాడు. శివుని సూచన మేరకు శేషాచల పర్వాతాల్లోని వృషాద్రిలో తపస్సు చేశాడు. అనంతరం ఈ తీర్థంలో స్నానమాచరించి శాపవిమో చనం పొందాడు. సాక్షాత్తు శ్రీ కుమారస్వామివారు స్నానం చేయడం వల్ల ఈ తీర్థానికి 'కుమారధార' అనే పేరు స్థిరపడింది.

# ఐక్యరాజ్యసమితిలో పాకిస్థాన్‌ను నోరు మెదపకుండా చేసిన భారత్..!

న్యూఢిల్లీ : పాకిస్తాన్‌ను మరోసారి ఐక్యరాజ్యసమితిలో నోరు మెదపకుండా చేసింది భారతదేశం. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పదే పదే లేవనెత్తడం వల్ల ప్రపంచం ముందు అవమానాన్ని ఎదుర్కోవలసి వస్తుంది. అయినప్పటికీ తన కార్యకలాపాలను ఆపాడంలేదు. జమ్మూ కాశ్మీర్ గురించి మాట్లాడుతూనే ఉంది. తాజాగా జమ్మూ కాశ్మీర్, ఇస్లామోఫోబియాపై పాకిస్తాన్ వ్యాఖ్యలను భారత్ తీవ్రంగా ఖండించింది. జమ్మూ కాశ్మీర్‌పై పాకిస్తాన్ వాదనలను ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీష్ శుక్రవారం (మార్చి 14) తీవ్రంగా తప్పుబట్టారు. భారతదేశంలోని ఈ అంతర్భాగం పాకిస్తాన్‌లో భాగం కాబోదని ఆయన అన్నారు. జమ్మూ కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగం అని, ప్రస్తుతం ఉందని, ఎల్లప్పుడూ ఉంటుందని పర్వతనేని స్పష్టం చేశారు.ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ ఇస్లామోఫోబియాను ఎదుర్కోవడానికి జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సమావేశంలో పర్వతనేని పాకిస్తాన్‌ను తీవ్రంగా విమర్శించారు. ఐక్యరాజ్యసమితిలో పాకిస్తాన్ ఇటీవల చేసిన ప్రకటనపై భారతదేశం ఇచ్చిన ప్రతిస్పందనను చదివి వినిపించారు. “తన సాధారణ అలవాటు లాగే, పాకిస్తాన్ మాజీ విదేశాంగ కార్యదర్శి మరోసారి భారత కేంద్రపాలిత ప్రాంతం జమ్మూ కాశ్మీర్ గురించి అనవసరమైన ప్రస్తావన చేశారన్నారు. జమ్మూ కాశ్మీర్ అంశాన్ని పదే పదే లేవనెత్తడం ద్వారా, ఈ ప్రాంతంపై వారి వాదన చెల్లదన్నారు. సరిహద్దు ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం సమర్థనీయం కాదని హరీష్ స్పష్టం చేశారు. 'పాకిస్తాన్ చేస్తున్న ఇటువంటి ప్రయత్నాలు జమ్మూ కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగంగా ఉండేది, ఉంటుంది. ఎల్లప్పుడూ అలాగే ఉంటుందనే వాస్తవాన్ని మార్చిపోద్దు' అని ఆయన అన్నారు.పాకిస్తాన్ తన దేశంలో జరిగిన రైలు హైజాక్‌లో భారతదేశ పాత్ర ఉందని ఆరోపిస్తూ పాకిస్తాన్ చేసిన ఆరోపణలను శుక్రవారం భారతదేశం తోసిపుచ్చింది. ఆ తర్వాత భారత ప్రభుత్వం తరపున హరీష్ పర్వతనేని ఈ ప్రకటన చేశారు. భారతదేశం ఈ ఆరోపణలను తిరస్కరించింది. ప్రపంచ ఉగ్రవాదానికి నిజమైన కేంద్రం ఎక్కడ ఉందో ప్రపంచానికి బాగా తెలుసునని హరీష్ పేర్కొన్నారు. 'భారతదేశం వైవిధ్యం, బహుత్వానికి నిలయం. భారతదేశంలో 20 కోట్లకు పైగా ముస్లింలు ఉన్నారు. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద ముస్లిం జనాభాలో ఒకటి. ముస్లింలపై మతపరమైన అసహనం సంఘటనలను ఖండించడంలో ఐక్యరాజ్యసమితి సభ్యుడిగా భారతదేశం ఐక్యంగా నిలుస్తుంది. మతపరమైన వివక్షత, ద్వేషం, హింస లేని ప్రపంచాన్ని ప్రోత్సహించడం భారతదేశానికి ఎల్లప్పుడూ జీవన విధానంగా ఉందని హరీష్ పర్వతనేని ఐక్యరాజ్యసమితి సమావేశంలో అన్నారు.1981 డిక్లరేషన్‌లో సరిగ్గా గుర్తించినట్లుగా, ఇస్లామోఫోబి యాకు వ్యతిరేకంగా పోరాటం అన్ని రకాల మత వివక్షకు వ్యతిరేకంగా విస్తృత పోరాటానికి కేంద్రబిందువు అని మనం గుర్తుంచుకోవాలని పర్వతనేని హరీష్ అన్నారు. మతంతో సంబంధం లేకుండా ప్రతి వ్యక్తి గౌరవంగా, భద్రతతో, గౌరవంగా జీవించగలిగే భవిష్యత్తు కోసం మనం కృషి చేద్దాం. మనం రాడికల్ మనస్తత్వం మరియు ఇస్లామోఫోబియాకు వ్యతిరేకంగా పనిచేయాలని హరీష్ పిలుపునిచ్చారు.




# నాగబాబుకు మంత్రి పదవి వేళ కీలక పరిణామాలు..!

అమరావతి : ఏపీ రాజకీయాలు ఆసక్తి కరంగా మారుతున్నాయి. జనసేన సభ పైన మిశ్రమ స్పందన కనిపిస్తోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మది నెలలు పూర్తయింది. బీజేపీ కూటమి పైన పట్టు బిగించే ప్రయత్నం చేస్తోంది. తాజా జనసేన సభలో పవన్, నాగబాబు చేసిన వ్యాఖ్యలు టీడీపీ నేతలకు రుచించటం లేదు. ఇదే సమయంలో మెగా బ్రదర్ నాగబాబు ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. ఇక, మంత్రివర్గంలో చేరటం లాంఛనమనే భావిస్తున్నారు. ఈ సమయంలోనే అనూహ్య పరిణామాలు తెర మీదకు వస్తున్నాయి. మంత్రిగా నాగబాబు ఏపీలో కూటమిలో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. తాజాగా అయిదు ఎమ్మెల్సీ స్థానాల్లో బీజేపీ అనూహ్యంగా చివరి నిమిషంలో ఎమ్మెల్సీ సీటు దక్కించుకుంది. జనసేన నుంచి పవన్ సోదరుడు నాగబాబు ఎమ్మెల్సీ అయ్యారు. టీడీపీ మూడు స్థానాలకే పరిమితం కావాల్సి వచ్చింది. టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు చివరి వరకు ప్రయత్నాలు చేసారు. సామాజిక సమీకర ణాలతో మూడు స్థానాలు ఖరారు చేసారు. ఇప్పుడు నాగబాబుకు మంత్రి పదవి పైన జనసేనలో చర్చ మొదలైంది. జనసేన నుంచి ప్రస్తుతం పవన్, మరో ఇద్దరు మంత్రులుగా ఉన్నారు. ఇప్పుడు నాగబాబుకు మంత్రిగా అవకాశం ఇవ్వటం ద్వారా



సామాజిక లెక్కల పైన చర్చ జరుగుతోంది. కాగా, గతంలో ఇలాంటి వాదనను పవన్ తోసిపుచ్చారు.

నాగబాబుకే పరిమితం : ఇప్పుడు కేబినెట్ లో నాగబాబు చేరికకు ముహూర్తం పైన పార్టీలో చర్చ మొదలైంది. ఉగాది వేళ నాగబాబుకు కేబినెట్ లోకి వస్తారని అంచనా వేస్తున్నారు. ఇక.. ఇదే సమయంలో మంత్రివర్గంలో మార్పులు - చేర్పుల పైన కొన్ని విశ్లేషణలు మొదలయ్యాయి. నాగబాబుకు ఒకరికే కేబినెట్ లో అవకాశం కల్పిస్తారా.. లేక ఏమైనా మార్పులు ఉంటాయా అనేది కీలక అంశంగా మారుతోంది. గతం లోనే ఒకరిద్దరు మంత్రుల పైన చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు ప్రచారం జరిగింది. మంత్రులు గా బాధ్యతలు స్వీకరించి ఏడాది కూడా పూర్తి కాకపోవటంతో ఇప్పట ికిప్పుడు కేబినెట్ లో మార్పు లు ఉండవనే అంచ నాలు వ్యక్తం అవుతున్నాయి. ఇక.. నాగబాబుకు శాఖల కేటాయింపు విషయం లోనూ ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

శాఖల కేటాయింపు : నాగబాబుకు ప్రస్తుతం కందుల దుర్గేష్ నిర్వహిస్తున్న సినిమాటోగ్రఫీ, టూరిజం శాఖలు అప్పగిస్తా రనే ప్రచారం జరుగుతోంది. దుర్గేశ్ కు క్రిష్ణా జిల్లాకు చెందిన మంత్రి వద్ద ఉన్న ఒక శాఖను అప్పగి స్తారని భావిస్తు న్నారు. జనసేన మంత్రుల వద్ద ఉన్న శాఖలనే సర్దుబాటు చేసే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. దీని ద్వారా ఇక నాగబాబుకు మంత్రి పదవి విషయంలో ఇప్పటికే నిర్ణయం జరగటంతో.. ఇక, ముహూర్తం ప్రకటన లాంఛనంగా కనిపిస్తోంది. మరి.. మంత్రివర్గంలో మార్పులు.. నాగబాబు శాఖల ఖరారు విషయంలో అంతిమంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం ఏంటనేది ఆసక్తిగా మారుతోంది.

# Centre Cheated Tamil Nadu Of Rs 2,150 Crore, Will Resist Three-Language Push: Thangam Thenarasu



Tamil Nadu Finance Minister Thangam Thenarasu on Friday lashed out at the Centre for failing to release Rs 2,150 crore in funds for the Samagra Shiksha scheme. He said the DMK government will not budge to the BJP government's pressure to implement the three-language policy.In his budget speech for the 2025-2026 financial year, Thenarasu said, "The Union government did not release ?2,150 crore to the Tamil Nadu government due to the state's refusal to accept the three-language policy. The state government itself has released funds for this from its own financial resources,"" Tamil Nadu of Rs 2,150 crore in funds for the Samagra Shiksha scheme. Thenarasu told the Assembly that the state government has implemented student welfare schemes for past seven years. "However, this year the centre cheated us by not releasing Rs 2,152 crores for not accepting NEP ,which encourages three-language system. So state is allocating its own funds..." he stated."Even at this critical juncture, people of Tamil Nadu have rallied behind the Chief Minister for standing firm on the bilingual policy... even at the cost of foregoing two thousand crore rupees," he added.The DMK government has locked horns with the Centre over the language row. Adding fuel to the tensions, the Stalin government has replaced the rupee symbol,'?', in its budget logo with Tamil letter '??' (Ru), the first letter of Tamil word 'Rubaai'.Tamil Nadu's Minister for IT and Digital Services, Palanivel Thiaga Rajan, has said that the party remains steadfast in its stance, highlighting concerns ranging from tax distribution to disparities in population growth among states.During a discussion at The Indian Express's Idea Exchange, Thiaga Rajan, a former state Finance Minister, pointed out the growing financial transfers from wealthier states to those with weaker economies. He noted that the disparity has been widening over time. "When this government came to power, for every Re 1 of total grants and schemes' taxes given to Tamil Nadu, UP got Rs 2.90. By 2024, it was Re 1 to Tamil Nadu, and Rs 4.35 to UP," he explained."When this government assumed office, for every rupee allocated to Tamil Nadu, Uttar Pradesh received Rs 2.90. By 2024, the ratio had shifted to Re 1 for Tamil Nadu and Rs 4.35 for UP," he explained. Despite this, he argued that UP's per capita GDP relative to Tamil Nadu has declined. "How can we achieve equality if funds are continuously diverted without yielding results? Where does this lead us?" he questioned.He then claimed that the country will not witness a growth if "the poor, high-population northern states don't see significant improvement in their per capita incomes and overall outcomes."On the contentious issue of the NEP, Thiaga Rajan echoed the concerns of DMK president and Tamil Nadu Chief Minister M.K. Stalin, who has opposed the policy on linguistic grounds. "The core issue isn't whether Tamil Nadu adopts the NEP. It's whether states like UP and Bihar can effectively teach even one language to their children. Can they improve their educational outcomes?" he challenged.

# Pawan Kalyan Destroys Tamil Supremacy Talk!




The President of Janasena party and also the incumbent deputy chief minister of Andhra Pradesh Pawan Kalyan was at his aggressive best while addressing his party leaders and activists last night. He took the occasion to come down heavily on the Tamil folk who had been opposing Hindi language at a fundamental level.Kalyan used a very happening and relevant topic of even film business to prove his point right, and he was fairly straightforward with his approach while delivering his speech.“India needs multiple languages, including Tamil, not just two. We must embrace linguistic diversity not only to maintain the integrity of our nation but also to foster love and unity among its people.” Kalyan primarily noted.About the ideology of segregating based on language, deputy CM Pawan Kalyan says, "I do not understand why some criticize Sanskrit. Why do Tamil Nadu politicians oppose Hindi while allowing their movies to be dubbed in Hindi for financial gain? They want money from Bollywood but refuse to accept Hindi what kind of logic is that?”About his medical condition, Kalyan said he is not even in a position to pick up his six year old son. Politics came down physically, and it will take time for him to recover from the same.The deputy CM said it has been 11 years since the formation of Janasena and coincidentally YSR. Congress is now left with 11 seats in assembly, which is a remarkable achievement for his party.

**Unexpected: Pawan Kalyan Says Jai Telangana in AP Meeting**

As we had reported earlier, the deputy chief minister of Andhra Pradesh, Pavan Kalyan addressed Janasena supporters at a massive Public meeting yesterday. This was extremely interesting and surprising happened as Pawan Kalyan said "Jai Telangana" while delivering his speech in AP.Kalyan accredited the Telangana land and the famous Kondagattu Anjaneya temple for his survival now as he rolled back to the days when he was electrocuted and luckily escaped the same with divine blessings.“I do not fear darkness or potholes on the way to my house, even when there is no light. With bravery and strength, I have moved forward since 2014 and founded the Janasena Party. I am deeply grateful to the Telangana supporters who gave me a second life.Today, I remember the late singer Gaddar, who used to ask me, "How are you?" His words still resonate with me. He compared Janasena's Veera Mahilas to Rani Rudramadevi and laser beams, expressing his unwavering support for them. I am also thankful to the people of Tamil Nadu.Though my time there was brief, I sincerely appreciate their support. During my recent visit to Maharashtra, I experienced immense affection from the people. I am grateful to the people of Maharashtra, CM Fadnavis, and Karnataka for their support." Kalyan stated.Interestingly, enough, Kalyan had references to Telangana, Tamil Nadu and other states while delivering his speech today as he appeared to carry the NDA agenda ahead of him.

# Trump Administration Proposes Travel Ban on Citizens from 41 Countries

The Trump administration is reportedly on the brink of imposing a travel ban affecting citizens from a diverse range of 41 countries. This move, outlined in an internal memo, suggests a stratified approach to the restrictions. The document divides the countries into three distinct categories, with varying levels of visa suspensions and restrictions. The first category encompasses ten nations such as Afghanistan, Iran, Cuba, North Korea, and Syria, where citizens might face a total suspension of visa issuance. The second category, including Eritrea, Haiti, Laos, Myanmar, and South Sudan, could see partial restrictions, notably affecting tourist and student visa applications, albeit with potential exceptions. The third category proposes conditional restrictions for 26 countries, including Pakistan and Bhutan, which hinge on these nations addressing specific "shortcomings" within a 60-day timeframe. This nuanced approach to the proposed travel ban reflects a targeted strategy by the U.S. government, indicating a possibility for adjustment based on compliance and international dialogue.This isn't the first instance of President Donald Trump signaling his intent to implement



stringent border controls. During his first term, a controversial ban targeted travelers from seven Muslim-majority countries, a decision that garnered widespread media attention and was subsequently upheld by the U.S. Supreme Court. Trump has consistently emphasized his stance on national security, suggesting that such measures are necessary to prevent those he deems threats from entering the United States. His rhetoric reiterates a commitment to these policies, hinting at plans that were already in discussion as early as 2023. This included potential restrictions on countries like the Gaza Strip, Libya, Somalia, Syria, and Yemen, underlining his administration's focus on curbing entry from nations associated with security concerns.

**Trump's Travel Ban: A Controversial Measure for National Security**

Trump's administration is known for its bold and often contentious policies, ranging from job cuts to imposing tariffs on imports from various countries. The exploration of a travel ban on such a significant scale underscores a continuation of this trademark approach to governance. By categorizing the targeted countries and outlining specific criteria for the suspension of visa services, the administration is signaling a methodical, albeit aggressive, stance on controlling immigration and entry into the United States. The proposed ban, as detailed in reports by several English media outlets citing reliable sources, is awaiting final approval, with Foreign Secretary Marco Rubio playing a key role in the decision-making process. While the list of affected countries has been made public, officials hint at the possibility of revisions, suggesting a dynamic situation that could evolve based on diplomatic interactions and other developments.In light of these developments, the implications of such a widespread travel ban are manifold, affecting not only international relations but also individuals and families across the globe. The categorization of countries and the criteria for visa issuance suspension reveal an attempt to balance security concerns with diplomatic considerations. However, the potential for changes to the list of affected countries indicates an ongoing evaluation of the policy's scope and impact. As the Trump administration moves forward with this proposal, the global community watches closely, awaiting official announc ements and further details on how these restrictions will be implemented. Concluding, the Trump administration's move to potentially ban travel from 41 countries marks another chapter in its aggressive policy stance, particularly regarding national security and immigration. With categories ranging from total suspension of visa services to conditional restrictions, the strategy reflects a nuanced approach to a complex issue. As the world awaits final decisions and potential adjustments to the proposed list, the implications of such a ban—on international travel, diplomatic relations, and the lives of countless individuals—remain a subject of intense discussion and speculation.

# Indian PhD Student Deported After Pro-Palestine Activism at Columbia University



An Indian doctoral student, Ranjani Srinivasan, has voluntarily left the United States after her student visa was revoked due to her involvement in pro-Palestine demonstrations. Homeland Security Secretary Kristi Noem confirmed that Srinivasan's departure came after the State Department identified her activities as supporting Hamas, deemed a terrorist organization. Srinivasan, who was pursuing urban planning at Columbia University—a focal point for student-led protests in favor of Palestine—departed the US on March 11. These protests, which escalated into the violent occupation of a campus building, led to numerous arrests as the university sought to restore order. Srinivasan's academic journey in the US was notable, having undertaken research at Columbia's Graduate School of Architecture, Planning and Preservation. With a bachelor's degree from CEPT University in Ahmedabad and a master's from Harvard supported by Fulbright Nehru and Inlaks Scholarships, her contributions to academia were significant. Her research, supported by the Lakshmi Mittal South Asia Institute at Harvard, focused on "Gold & Cyanide: Family, Caste, and the Post-extractive Landscape at Kolar Gold Fields". Additionally, Srinivasan's work extended to environmental advocacy, where she concentrated on communities affected by climate change.The controversy surrounding Srinivasan's visa revocation and subsequent self-deportation underlines the broader tensions at Columbia University, which has become a battleground of ideological conflicts. The university has faced criticism from President Trump's administration, which accuses it of not curbing protests that it claims have crossed into anti-Semitism. This confrontation has led the government to withdraw $400 million in federal funds from Columbia. Furthermore, the arrest and pending deportation of Mahmoud Khalil, a former Columbia student with Palesti nian roots, and the temporary revocation of his green card by Secretary of State Marco Rubio, underscore the heightened scrutiny on students' immigration statuses.The Homeland Security Department revealed that Srinivasan utilized the Customs and Border Protection (CPB) agency's app to initiate her "self-deportation", a move that Secretary Noem lauded, sharing a video of Srinivasan at the airport. This method of departure spared Srinivasan the possibility of a forced return to India, akin to others deported on US military aircraft.The university's role in these events has not gone unnoticed. Deputy Attorney General Todd Blanche stated that investigations are underway to determine if Columbia has been "harbouring and concealing illegal aliens on its campus". This was after immigration agents, armed with court warrants, conducted raids on two hostel rooms, although no arrests were made at that time. The expulsion of several students who had occupied a campus building further reflects the institution's firm stance against the protests.This crackdown has ignited a wave of protests, not just within the campus but also extending to Trump Tower, reflecting a growing concern among students and faculty members about the clampdown on dissent and free speech. The situation at Columbia University has thus become emblematic of the broader debates on immigration, freedom of expression, and the rights of students to engage in political activism in the US.

# Hyderabad Tenants Struggle with Rising Rent and Unfair Security Deposit Deductions




The situation for those renting in Hyderabad is becoming increasingly dire, with the cost of living on the rise, particularly in the housing sector. This issue has gained attention due to the experiences shared by tenants online, highlighting the city's urgent need for better tenant protection laws. A notable incident involving Tanvi Mittal, who faced unjust deductions from her security deposit by her landlord, epitomizes the challenges many are facing. Despite leaving her apartment in excellent condition, she was charged exorbitant fees for routine maintenance, resulting in a significant reduction of her ?1,04,000 deposit. The plight of tenants in Hyderabad is not isolated to a few unlucky individuals. Many have come forward with stories of landlords exploiting ambiguous contract terms to withhold security deposits. This practice, combined with the sharp increase in rent, is placing a heavy financial burden on middle-class families. The norm of demanding high security deposits, equivalent to six months' rent in some cases, alongside hidden fees imposed by brokers and landlords, exacerbates the issue. Without stringent regulations to protect them, tenants find themselves with little to no legal recourse.Hyderabad's rental market starkly contrasts with cities like London, where tenant rights are safeguarded through rental deposit protection laws. In Hyderabad, rental agreements are often skewed in favor of landlords, leaving tenants vulnerable to financial exploitation. The absence of similar protective measures in Hyderabad means residents continue to struggle with housing affordability, a problem that seems to worsen as government intervention remains lacking.With the cost of renting a home becoming prohibitively expensive, the urgent need for clear and enforceable tenant protection laws is evident. Until such regulations are put in place, akin to those in the US, Hyderabad's residents will likely continue to bear the brunt of the city's escalating living costs. The situation calls for immediate action to prevent housing affordability from becoming an unattainable dream for many.In conclusion, the experiences of Hyderabad's tenants, like that of Tanvi Mittal, spotlight the broader issue of housing affordability and the urgent need for reform in tenant protection laws. As rents soar and landlords impose unfair charges, the city's residents are caught in a cycle of financial str ain, underscoring the critical ne ed for government intervention to ensure fair treatment and affo rdability in the housing market.

# Cyber Fraud Thwarted: Telangana Bureau Saves Rs 1.95 Crore from Scam

When an accounts officer from a Hyderabad-based company received a WhatsApp message on March 13, seemingly from the company's Chairman and Managing Director (CMD), requesting a swift transfer of Rs 1.95 crore for a new project, it set off a chain of events that almost resulted in a substantial financial loss. The message, complete with the CMD's profile picture, appeared legitimate, leading the officer to transfer the funds at 1:02 p.m. on that same day. However, the alarm was raised when the real CMD noticed a bank notification about the transfer and questioned the accounts officer, revealing the fraud.The quick actions of the Telangana Cyber Security Bureau (TGCSB) on Friday thwarted a potential cyber fraud aimed at siphoning off Rs 1.95 crore from a company's bank account. After the company lodged a complaint upon realizing the deception, the TGCSB took immediate steps, receiving the complaint at 2:51 p.m. on March 13, to investigate and prevent the loss. They contacted the complainant to collect necessary details and screenshots, which facilitated coordination with the bank's nodal officers to secure the account before the fraudsters could access the funds."Due to this quick intervention, the entire Rs 1.95 crore was successfully saved before the fraudsters could withdraw the amount," stated Shikha Goel, Director of TGCSB. This incident underscores the bureau's effectiveness in protecting citizens and businesses from cyber threats and the importance of prompt reporting to authorities.The initial misstep occurred when the accounts officer, misled by the deceitful message, acted without verifying the authenticity of the request through direct channels with the CMD. Upon discovering the fraudulent nature of the transaction, the company acted swiftly by reporting the incident to the National Cybercrime Reporting Portal (NCRP). However, the complaint initially lacked critical transaction details, posing a challenge in tracing the fraud quickly.In light of this near miss, the TGCSB has issued a warning, urging individuals and businesses to exercise caution regarding financial requests received via WhatsApp, email, or phone calls, especially those seemingly from high-ranking officials within their organizations. "Always verify payment requests directly through official communication channels before making transactions. If you suspect fraud, report it immediately through the 1930 Cyber Helpline or www.cybercrime.gov.in to increase the chances of fund recovery," the bureau advised.This incident highlights the growing sophistication of cyber fraudsters and the critical need for heightened vigilance and verification processes in financial transactions. It also showcases the vital role of cyber security agencies in intervening and preventing financial fraud, protecting businesses from significant losses.

# What is Chiranjeevi's reaction to Pawan Kalyan's speech?




....It is already known that the deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan held a grand JSP meeting in his assembly constituency of Pithapuram yesterday. This was when he delivered an astounding speech which addressing his party cadres and supporters.Kalyan touchdown several topics, including the historic comeback of Janasena, and also the kind of hardships that he had sustained. He even said that he has become physically so weak that he is not even able to pick up his son. He further clarified that he is here to stay, and Jaina will be a formidable force in Andhra Pradesh.It appears that this strong speech from Kalyan has impressed his brother Chiranjeevi as well. Chiranjeevi took to social media to share his reaction on this speech, and he looked extremely impressed with Kalyan.My dear brother @PawanKal yan, I was mesmerized by your speech at the Jana Sena Jay aketha nam Sabha. Just like the massive ocean of people who attended, my heart overflowed with emotion. The belief that a true leader has arrived to fulfill the aspirations of the people has grown even stronger.I wholeheartedly bless you for a victorious and uninterrupted journey in your mission for public welfare. May your movement continue with the same spirit and dedication. My heartfelt best wishes to all the Jana Sainiks who are working tirelessly for this cause, Chiranjeevi tweeted yesterday.It appeared that Chir anjeevi closely followed the entire event at his house, and he was impressed with the way Pavan Kalyan addressed his supporters.










# ఛాంపియన్స్ ట్రోఫీ విజయం.. రోహిత్ శర్మకు ప్రమోషన్..!



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ప్రమోషన్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో భారత జట్టును విజేతగా నిలబెట్టడంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 విజయానంతరం రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతాడని జోరుగా ప్రచారం జరిగింది. కానీ ఈ ఊహాగానాలకు రోహిత్ శర్మ చెక్ పెట్టాడు.తాను వన్డే ఫార్మాట్‌కు వీడ్కోలు పలకడం లేదని, వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరాడు. కానీ ఎప్పటి వరకు జట్టులో కొనసాగుతాననే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. 2027 వన్డే ప్రపంచకప్ ఆడి రిటైర్మెంట్ తీసుకోవాలనే యోచనలో రోహిత్ శర్మ ఉన్నట్లు వార్తలు వచ్చాయి.మరోవైపు గతేడాది ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమైన రోహిత్ శర్మ.. ఆఖరి టెస్ట్ తుది జట్టు నుంచి స్వయంగా తప్పుకున్నాడు. దాంతో రోహిత్ టెస్ట్ కెరీర్ ముగిసిందని, ఇంగ్లండ్ పర్యటనకు అతను దూరంగా ఉంటాడని కూడా ప్రచారం జరిగింది. జస్‌ప్రీత్ బుమ్రానే టీమిండియా టెస్ట్ టీమ్ నడిపిస్తాడని అంతా భావించారు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ విజయం నేపథ్యంలో రోహిత్ శర్మనే కెప్టెన్‌గా కొనసాగించాలని బీసీసీఐ భావిస్తున్నట్లు ఓ జాతీయ మీడియా పేర్కొంది.బుమ్రా ఫిట్‌నెస్ సమస్యలతో బాధపడుతుండటం కూడా ఇందుకు కారణంగా తెలుస్తోంది. అంతేకాకుండా ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో రోహిత్ శర్మ మెరుగ్గా రాణించాడు. దాంతో ఇంకొన్నాళ్లు రోహిత్ శర్మనే టెస్ట్ కెప్టెన్‌గా కొనసాగించాలని సెలెక్టర్లు నిర్ణయించారట.మరోవైపు 2027 వరకు ఫిట్‌గా ఉండేందుకు రోహిత్ శర్మ ఒక ప్రణాళిక సిద్ధం చేసుకున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. టీమిండియా అసిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్ సాయంతో రోహిత్.. ఫిట్‌నెస్, బ్యాటింగ్‌పై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టాడట. 'రోహిత్ ప్రణాళికలో నాయర్ పాత్ర చాలా కీలకం. అతనికి తెలివైన కోచ్‌గా మంచి పేరు ఉంది. అభిషేక్ నాయర్‌కు లెటెస్ట్ బ్యాటింగ్ టెక్నిక్, స్టైల్ బాగా తెలుసు. కేఎల్ రాహుల్ సహా భారత జట్టులో చాలా మంది ఆటగాళ్లు అతని సహకారం తీసుకున్నారు.'అని రోహిత్ సన్నిహిత వర్గాలు తెలిపాయి.టీ20 ప్రపంచకప్ 2024 విజయానంతరం రోహిత్ శర్మ పొట్టి ఫార్మాట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే.

# సన్‌రైజర్స్‌కు గుడ్ న్యూస్.. ఆ స్టార్ ప్లేయర్‌కు బీసీసీఐ గ్రీన్ సిగ్నల్!

ఐపీఎల్ 2025 సీజన్ ప్రారంభానికి ముందు సన్‌రైజర్స్ హైదరాబాద్ అభిమానులకు గుడ్ న్యూస్. ఆ జట్టు స్టార్ ఆల్‌రౌండర్, తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి ఫిట్‌నెస్ సాధించాడు. నేషనల్ క్రికెట్ అకాడమీ(ఎన్‌సీఏ) బెంగళూరులో రిహాబిలిటేషన్ తీసుకున్న నితీష్ కుమార్ రెడ్డి.. ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్ చేశాడు.యో-యో టెస్ట్‌లో 18.1 స్కోర్ నమోదు చేయడంతో ఐపీఎల్ 2025 సీజన్ ఆడేందుకు బీసీసీఐ మెడికల్ టీమ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దాంతో నితీష్ కుమార్ రెడ్డి ఆదివారం సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టుతో కలవనున్నాడు. ఈ విషయాన్ని బీసీసీఐ, సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ ప్రముఖ స్పోర్ట్స్ జర్నలిస్ట్ గౌరవ్ గుప్తా ఎక్స్ వేదికగా ఈ విషయాన్ని పంచుకున్నాడు.ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో తొలి మ్యాచ్ అనంతరం నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో భారత జట్టుకు దూరమయ్యాడు. ఈ సిరీస్ రెండో టీ20కి ముందు అతను ప్రాక్టీస్ సెషన్‌లో గాయపడ్డాడు. అప్పటి నుంచి బెంగళూరులోని ఎన్‌సీఏలోనే రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. ప్రస్తుతం పూర్తిగా కోలుకొని ఐపీఎల్ 2025 సీజన్ ఆడేందుకు సిద్దమయ్యాడు. గత సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డి అద్భుత ప్రదర్శన కనబర్చాడు. 13 మ్యాచ్‌ల్లో 2 హాఫ్ సెంచరీలతో 303 పరుగులు చేశాడు. బ్యాటింగ్ ఆల్‌రౌండర్ సన్‌రైజర్స్ హైదరాబాద్ విజయాల్లో కీలక పాత్ర పోషించాడు. బౌలింగ్‌లో మూడు వికెట్లు తీసాడు. ఈ ప్రదర్శనతో ఎమర్జింగ్ ప్లేయర్ రికార్డ్ కూడా అందుకున్నాడు. ఈ ప్రదర్శనతోనే టీమిండియా పిలుపు అందుకొని సత్తా చాటాడు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలోనూ టీమిండియా తరఫున అరంగేట్రం చేసి అసాధారణ శతకంతో ఆకట్టుకున్నాడు.ఈ సంచలన ప్రదర్శనతోనే ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు సన్‌రైజర్స్.. నితీష్ రెడ్డిని రూ. 6 కోట్లకు రిటైన్ చేసుకుంది. వేలంలోకి వెళ్తే భారీ ధర పలికే అవకాశం ఉన్నా.. తనకు అవకాశం ఇచ్చిన జట్టుకు రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో నితీష్.. తక్కువ ధర రిటెన్షన్‌కు ఒప్పుకున్నాడు.ఐపీఎల్ 2023లోనే సన్‌రైజర్స్ తరఫున అరంగేట్రం చేసిన నితీష్ కుమార్ రెడ్డికి ఆ సీజన్‌లో ఎక్కువగా అవకాశాలు రాలేదు. రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. అప్‌కమింగ్ సీజన్‌లో నితీష్ కుమార్ రెడ్డిపై సన్‌రైజర్స్ భారీ అంచనాలను పెట్టుకుంది. మార్చి 23న రాజస్థాన్ రాయల్స్‌తో ఉప్పల్ వేదికగా జరిగే తొలి మ్యాచ్‌తో ఆరెంజ్ ఆర్మీ తమ టైటిల్ వేటను ప్రారంభించనుంది.

# నయనతార పనికి రాదన్నాడట!

నయనతార ప్రస్తుతం సౌత్ ఇండియాలో స్టార్ హీరోయిన్. బాలీవుడ్ హీరోయిన్స్ స్థాయిలో పారితోషికం తీసుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ నయనతార లేడీ సూపర్ స్టార్ ట్యాగ్‌ను సొంతం చేసుకుంది. తనను లేడీ సూపర్ స్టార్ అంటూ పిలవద్దని స్వయంగా ఆమె విజ్ఞప్తి చేసినా కూడా ఫ్యాన్స్ మాత్రం ఆమెను అలాగే పిలుస్తూ ఉంటారు. ఒక్కో సినిమాకు రూ.4 కోట్ల నుంచి రూ.6 కోట్ల పారితోషికం తీసుకుంటూ సౌత్‌లోనే స్టార్ హీరోయిన్‌గా నిలిచిన నయనతార కెరీర్ ఆరంభంలో తీవ్ర ఇబ్బందులు, అవమానాలు ఎదుర్కొందట. ముఖ్యంగా ఒక సినిమా దర్శకుడు సెట్‌కి వెళ్తే అవమానించి వెనక్కి పంపించాడట.కోలీవుడ్ సినిమాలతో ఇండస్ట్రీకి పరిచయం అయిన నయనతార మొదటి సినిమా పార్థిబన్ దర్శకత్వంలో చేయాల్సి ఉంది. సినిమాలో ముఖ్య పాత్రకు ఎంపిక అయిన నయనతార కొన్ని కారణాల వల్ల షూటింగ్‌కి ఆలస్యం అయింది. నయనతార చెప్పిన టైంకి వెళ్లక పోవడంతో పార్థిబన్‌కి కోపం వచ్చింది. ఇంకా సినిమాల్లో నటించకుండానే ఇంత పొగరు ఏంటి, షూటింగ్‌కి ఇంత ఆలస్యం అయితే ఎలా అంటూ ఆమె మొహం మీదే మీరు ఈ సినిమాకు అక్కర్లేదు వెళ్లిపోండి అని వెనక్కి పంపించేశాడట. దాంతో ఆమె ఆ సినిమాలో ఎంపిక అయి నటించకుండానే వెనక్కి వెళ్లి పోవాల్సి వచ్చింది. ఆ సమయంలో నయనతార చాలా బాధను అనుభవించిందట.పార్థిబన్ తన సినిమా నుంచి తప్పించిన కొన్నాళ్లకే నయనతారకు అదృష్టం కొద్ది హరి దర్శకత్వంలో నటించే అవకాశం దక్కించుకుంది. సీనియర్ నటుడు శరత్ కుమార్ హీరోగా నటించిన 'అయ్యా' సినిమాతో నయనతార ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ సినిమా మొదటి రోజు షూటింగ్ అనుభవాన్ని నటుడు శరత్ కుమార్ ఇటీవల ఒక కార్యక్రమంలో షేర్ చేశారు. దర్శకుడు హరి మొదటి రోజు నయనతారను మోడ్రన్ డ్రెస్‌లో చూసి ఈమె మన సినిమాకు సెట్ కాదు, వెంటనే బయటకు పంపించేయండి అంటూ తన టీం మెంబర్స్‌తో అన్నాడు. కానీ సాయంత్రం వరకు ఆమెను అక్కడే ఉంచి మరో డ్రెస్‌లో, కాస్త విభిన్నమైన మేకోవర్‌తో హరి ముందు ఉంచితే అప్పుడు ఆయన ఓకే అన్నాడు.మొదటి సినిమా చేయడం కోసం చాలా కష్టపడ్డ నయనతార ఆ వెంటనే సూపర్ స్టార్ రజనీకాంత్ చంద్రముఖి సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. చంద్రముఖి సినిమా తర్వాత నయనతార వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. తక్కువ సమయంలోనే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. కేవలం తమిళ్‌లో మాత్రమే కాకుండా తెలుగు, హిందీ భాషల సినిమాల్లోనూ నటించడం ద్వారా స్టార్ హీరోయిన్‌గా, పాన్ ఇండియా స్టార్‌గా పేరు సొంతం చేసుకుంది. పెళ్లి చేసుకుని, ఇద్దర పిల్లలకు తల్లి అయిన తర్వాత కూడా నయనతార కెరీర్‌లో చాలా బిజీగా ఉంది. లేడీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు హీరో ఓరియంటెడ్ సినిమాల్లో కమర్షియల్ పాత్రలు పోషిస్తూ బిజీగా ఉంది. ఏడాదికి రెండు మూడు సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చే విధంగా నయన్ బిజీగా ఉంది. కెరీర్ ఆరంభంలో పడ్డ కష్టంకు ప్రతిఫలంగా ఇప్పుడు ఆమె లేడీ సూపర్ స్టార్ ఇమేజ్‌ను ఎంజాయ్ చేస్తుంది.



# పీడ కల వల్లే ఇన్‌స్టాలో పాప ఫోటోలు తొలగింపు..!




బాలీవుడ్ స్టార్ హీరోయిన్ ఆలియా భట్ సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆలియాను దాదాపుగా 8.7 కోట్ల మంది ఫాలో అవుతున్నారు. రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలతో పాటు ఫ్యామిలీ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆలియా వివాహం రణబీర్ కపూర్‌తో 2022లో జరిగిన విషయం తెల్సిందే. వీరికి రహా అనే కూతురు ఉంది. రహా ఫోటోలు సోషల్ మీడియాలో రెగ్యులర్‌గా వైరల్ అవుతూ ఉంటాయి. ఆలియా కూడా చాలా సార్లు తన కూతురు రహా ఫోటోలను షేర్ చేసింది. ఆలియా, రణబీర్ కపూర్, రహా ఉన్న ఫోటోలు ఎప్పుడూ వైరల్ కావడం మనం చూస్తూనే ఉంటాం.రహా ఫోటోలను ఇటీవల ఆలియా భట్ సోషల్ మీడియా ద్వారా తొలగించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో గతంలో షేర్ చేసిన ప్రతి ఒక్క ఫోటోను ఆలియా తొలగించడంతో ఏం జరిగింది అంటూ అంతా షాక్ అయ్యారు. ఆలియా ను రెగ్యులర్గా సోషల్ మీడియా ద్వారా ఫాలో అయ్యే వారు ఈ విషయాన్ని గుర్తించారు. వెంటనే ఏం జరిగింది అంటూ సోషల్ మీడియా ద్వారా ఆమెను గట్టిగా ప్రశ్నించడం మొదలు పెట్టారు. ఆలియా కూతురు ఫోటోలను తొలగించడం వెనుక కారణం ఏంటి అంటూ నలుగురు నాలుగు రకాలుగా ఊహించడం మొదలు పెట్టారు. చివరకు ఈ విషయం ఆలియా స్వయంగా స్పందించింది. రహా ఫోటోలను తొలగించాల్సిన అవసరం ఎందుకు వచ్చింది అనే విషయాన్ని క్లారిటీ ఇచ్చింది.ఇటీవల ఆలియాకు ఒక పీడ కల వచ్చిందట. ఆ కలలో రహాను గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరబడి ఎత్తుకు వెళ్లారని ఆలియా కల కన్నదట. రహాను దారుణంగా ఎత్తుకు వెళ్లినట్లు కల రావడంతో షాక్ అయ్యాను. అందుకే రహా విషయంలో మరింత జాగ్రత్తలు అవసరం అని నిర్ణయించుకున్నాను. అందుకే తన సెక్యూరిటీ పెంచాలనే ఉద్దేశంతో కొత్త నిర్ణయాలు తీసుకున్నాను. అందులో భాగంగానే సోషల్ మీడియాలో రహాకు సంబంధించిన ప్రతి ఫోటోను తొలగించాను. ఇంటర్నెట్‌లో తన ఫోటోలు లేకుండా చూడాలని నిర్ణయించుకున్నాను.మేము మాత్రమే కాకుండా చాలా మంది రహా ఫోటోలను తమ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌ల్లో షేర్ చేశారు. వారందరికీ కూడా విజ్ఞప్తి చేసి ఆ ఫోటోలను తొలగించే ప్రయత్నాలు చేశామని ఆలియా చెప్పుకొచ్చింది. ఇది అంతా రహా యొక్క భద్రత కోసం అని ఆలియా చెప్పుకొచ్చింది. రణబీర్ కపూర్ సైతం తన సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లో ఉన్న రహా ఫోటోలను తొలగించినట్లు సమాచారం అందుతోంది. మొత్తానికి వీరిద్దరు తమ కూతురు భద్రత పట్ల చూపిస్తున్న జాగ్రత్త చూడముచ్చటగా ఉందని అంటున్నారు. ఇలాంటి పరిణామాలు ఎదురు అవుతాయనే ఉద్దేశంతో ముందు నుంచి కోహ్లీ పిల్లల ఫోటోలను షేర్ చేయడం లేదు, రామ్ చరణ్, ఉపాసనలు సైతం ఇప్పటి వరకు క్లింకార ఫోటోలను అధికారికంగా రివీల్ చేయలేదు. సెలబ్రెటీ పిల్లలకు మినిమం సెక్యూరిటీలో భాగంగా ఫోటోలు సోషల్ మీడియాలో షేర్ చేయక పోవడం మంచిది అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.

# తెల్లని చీరలో అనసూయ అందం.. స్టన్నింగ్ లుక్స్!

టెలివిజన్ స్క్రీన్‌పై గ్లామర్ తో టాలెంట్‌తో స్పెషల్ క్రేజ్ అందుకున్న అనసూయ భరద్వాజ్ తాజాగా సోషల్ మీడియాను తన అందంతో షేక్ చేస్తోంది. యాంకర్‌గా కెరీర్‌ను ప్రారంభించి, సిల్వర్ స్క్రీన్‌పై కూడా తనదైన ముద్ర వేసిన ఈ స్టార్ బ్యూటీ, ప్రతి అప్‌డేట్‌తో అభిమానులను అలరిస్తోంది. తాజాగా ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ద్వారా షేర్ చేసిన ఫోటోషూట్ మరింత వైరల్‌గా మారింది.తెల్లని చీరలో ఆమె చూపిన హావభావాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పాలి. ఈ ఫోటోల్లో అనసూయ సంప్రదాయ హొదాను మోడ్రన్ టచ్‌తో ప్రదర్శించింది. తెల్లని చీరకు మ్యాచింగ్ బ్లాక్ బ్లౌజ్ ధరించి, డిజైనర్ నగలతో తన లుక్‌ను ప్రత్యేకంగా మలుచుకుంది. కురులను వదులుగా ఒదిలిపెట్టి, స్టైలిష్ ఇయర్ రింగ్స్‌తో తన గ్లామర్‌ను ఇంకాస్త పెంచేసింది.హోలి ఫెస్టివల్ కాన్సెప్ట్‌తో షేర్ చేసిన ఈ ఫోటోలకు నెటిజన్లు విపరీతమైన రెస్పాన్స్ ఇస్తున్నారు. సాధారణంగా అనసూయ ఇలాంటి డిఫరెంట్ స్టైల్ షూట్స్‌కు ప్రత్యేకంగా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రత్యేకించి ఆమె మోడర్న్ వేర్‌తో పాటు ట్రెడిషనల్ లుక్‌లో కూడా అద్భుతంగా మెరిసిపోతుంది. ఈ సారి స్పెషల్ డిజైన్‌తో ఉన్న చీరను ఎంచుకోవడం విశేషం. ఫ్యాషన్ ప్రపంచానికి సంబంధించిన తన ఆసక్తిని ఈ ఫోటోల్లో స్పష్టంగా చూపించింది. ఈ ఫోటోషూట్ అనసూయ స్టైల్ క్వీన్‌గా మారిపోయిందనే టాక్ తెచ్చిపెట్టింది.ఇన్‌స్టాలో పోస్ట్ చేసిన ఈ ఫోటోలపై సెలబ్రిటీలతో పాటు ఫ్యాన్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. సో బ్యూటీఫుల్ అంటూ కామెంట్లు వెల్లువెత్తుతున్నాయి. ఇదే అనసూయ ప్రత్యేకత. కేవలం యాంకర్‌గా మాత్రమే కాదు, నటిగా కూడా తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. ప్రస్తుతం అనసూయ సినిమా ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టింది. ఇటీవల ఆమె నటించిన 'పుష్ప 2'లో పాత్రకు మంచి రెస్పాన్స్ దక్కింది. అలాగే కొన్ని క్రేజీ వెబ్ సిరీస్‌లలోనూ నటిస్తున్నట్లు సమాచారం.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM